# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 01, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 20 - మార్చి - 2025




## సునీతా విలియమ్స్...
## అంతరిక్షమే ఇల్లు, ధైర్యమే ఊపిరి!

9 నెలలుగా అంతరిక్షంలోనే ఉన్న సునీతా విలియమ్స్

ఇన్నాళ్లకు భూమికి తిరిగి రాక

సునీత గురించి తామేమీ ఆందోళన చెందలేదన్న కుటుంబ సభ్యులు

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య
# కీలక ఒప్పందం....



- ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- బిల్ గేట్స్ తో కీలక సమావేశం
- కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది. వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు. కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం మిగతా..2లో

## క్యాన్సర్ చికిత్సకు
# 68 లక్షల మంజూరు

ఈ చికిత్సల మొత్తం విలువ రూ.13,000 కోట్లు

అందులో 76 శాతం గ్రామీణ ప్రాంతాల వారికి అందినట్లు వెల్లడిం

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం

ఆరోగ్య మంత్రి క్యాన్సర్ పేషెంట్ ఫండ్



ఢిల్లీ: ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (పీఎంజెవై) కింద ఇప్పటివరకు 68 లక్షలకుపైగా క్యాన్సర్ పేషెంట్లకు చికిత్స అందించామనికేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా మంగళవారం తెలిపారు. ఈ చికిత్సల మొత్తం విలువ రూ.13,000 కోట్లు కాగా, అందులో 76 శాతం గ్రామీణ ప్రాంతాల వారికి అందినట్లు వెల్లడించారు. మిగతా..2లో



## తెలంగాణలో త్వరలో
## 25,190 ఉద్యోగాల భర్తీ

- 14,236 అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేస్తాం
- రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులను భర్తీ
- నిరుద్యోగులకు నాలెడ్జ్ సెంటర్లలో గ్రూప్-1, గ్రూప్-2 ఉచిత కోచింగ్
- త్వరలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ మిగతా..2లో




## ఉక్రెయిన్ అంశంపై ఫోన్ చేసి మాట్లాడిన ట్రంప్ ..

పుతిన్ కు ఫోన్ చేసి మాట్లాడిన ట్రంప్

రెండు గంటల పాటు వివిధ అంశాలపై సంభాషణలు

ఉక్రెయిన్ కు విదేశీ సాయం నిలిపివేస్తేనే పూర్తిగా కాల్పుల విరమణకు ఆలోచిస్తానన్న పుతిన్

ఉక్రెయిన్-రష్యా: ఉక్రెయిన్-రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్




## ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ ఉంది

- అబద్ధాలు, అప్పులు, దోపిడీల్లో బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ మించిపోయింది
- హామీల్లో పది శాతం కూడా అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం
- బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందన్న బండి సంజయ్

## మిమ్మల్ని భూమి
# చాలా మిస్ అయింది



- సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమిపైకి సునీత, బుచ్ విల్మోర్
- వ్యోమగాములను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ ట్వీట్
- వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తి అని కొనియాడిన ప్రధాని

ఢిల్లీ: సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చిన సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. పట్టుదల అంటే ఏంటో చూపించారని, ఎంతో మందికి స్ఫూర్తి అంటూ వ్యోమగాములను కొనియాడుతూ ప్రధాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "తిరిగి స్వాగతం క్రూ9. మిమ్మల్ని భూమి చాలా మిస్ అయింది. సునీతా విలియమ్స్, మిగతా..2లో




## జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన కేసులో
## రేవంత్ రెడ్డిపై కేసు కొట్టివేత

జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన కేసులో రేవంత్ రెడ్డిపై కేసు కొట్టివేత తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపిన రేవంత్ రెడ్డి న్యాయవాది ముఖ్యమంత్రిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని కేటీఆర్ పై సైఫాబాద్ పీఎస్‌లో కేసు నమోదు

## మంద కృష్ణతో విభేదాలు లేవు
## మంద కృష్ణతో మంచి సంబంధాలు ఉన్నాయి

**ఆయన నాకంటే మోదీని ఎక్కువగా నమ్ముతున్నారు**



- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాం
- బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదు

హైదరాబాద్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ఇద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆయన తనకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రి మిగతా..2లో

## అన్నదాతల సంక్షేమం కోసం
# పాటుపడుతున్నాం





- రాష్ట్ర సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం
- రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్
- శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క

హైదరాబాద్: 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ప్రజా ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం వార్షిక బడ్జెట్‌కు ఆమోదముద్ర వేసింది. అనంతరం ఉప ముఖ్యమంత్రి గారు తొలుత బడ్జెట్ ప్రతులను లాంఛనంగా ముఖ్యమంత్రి కి అందజేశారు. ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు బడ్జెట్‌ను శాసనసభలో, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ మిగతా..2లో




## ప్రగతి రథానికి పంక్చర్ వేశారు... తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన కేటీఆర్

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి పేకమేడలా కూల్చిందని విమర్శ
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నామన్న కేటీఆర్
- ఢిల్లీకి మూటలు పంపించడానికి ఉపయోగపడేలా ఉందని చురక

## ప్రైవేటు రంగంలో
## విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

- శాసనసభలో వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి
- ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం
- రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకువచ్చినట్లు వెల్లడి



అమరావతి: రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ రెండో సవరణ బిల్లు-2025ను మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టగా, సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకురావడం జరిగింది. సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. మిగతా..2లో




## పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శ్రేణులకు పిలుపు

చంద్రబాబు, లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్

జనసేన ఆవిర్భావ దినోత్స శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపిన పవన్

సభ విజయానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపిన వైనం మిగతా..2లో

## అమరావతికి కేంద్ర సాయంపై క్లారిటీ ఇచ్చిన మంత్రి



- అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ 15000 కోట్లు రుణం ఇస్తున్నాం
- ఈ రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పష్టత ఇచ్చారు
- అమరావతికి రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుంది మిగతా..2లో

## ఉక్రెయిన్ అంశంపై ఫోన్ చేసి మాట్లాడిన ట్రంప్ ..

ఉక్రెయిన్-రష్యా: ఉక్రెయిన్-రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక అడుగు ముందుకు వేసి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఫోన్ చేశారు. వారిద్దరూ సుమారు రెండు గంటలకు పైగా చర్చలు జరిపారని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. ఇంతకు ముందే ట్రంప్ ప్రతిపాదనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అంగీకరించి తాత్కాలికంగా కాల్పుల విరమణ ప్రకటించారు. 30 రోజుల కాల్పుల విరమణ జరుగుతున్న సమయంలో పుతిన్‌కు ట్రంప్ ఫోన్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే వీరిద్దరి మధ్య ఫోన్ సంభాషణలో ఉక్రెయిన్ పవర్ ప్లాంట్లపై ఇక దాడులు చేయనని, మౌలిక సదుపాయాలు నాశనం చేయనని పుతిన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే పూర్తి స్థాయి కాల్పుల విరమణకు మాత్రం పుతిన్ అంగీకరించలేదని, ఉక్రెయిన్‌కు విదేశీ సాయం నిలిపివేస్తే అప్పుడు పూర్తి కాల్పుల విరమణ గురించి ఆలోచిస్తానని పుతిన్ చెప్పినట్లు తెలుస్తోంది. ట్రంప్ ప్రతిపాదనలను వ్యతిరేకించకుండానే పుతిన్ షరతులు విధించారని అంటున్నారు. అయితే ట్రంప్ మాత్రం పుతిన్‌తో చర్చలు ఫలవంతమయ్యాయని పేర్కొన్నారు. ఇతర అంశాలపై రష్యాతో తమ ప్రతినిధి బృందం చర్చలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

# సునీతా విలియమ్స్... అంతరిక్షమే ఇల్లు, ధైర్యమే ఊపిరి!

ఢిల్లీ: అనూహ్య రీతిలో అంతరిక్ష కేంద్రంలో 9 నెలల పాటు చిక్కుకుపోయి, ఇన్నాళ్లకు భూమ్మీదకు అడుగుపెట్టిన అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ పేరు ఎక్కడా చూసినా మార్మోగిపోతోంది. ఎంతో గుండె నిబ్బరంతో ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో గడిపిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అనడంలో సందేహం లేదు. ఐఎస్ఎస్ నుంచి గతేడాదే తిరిగి రావాల్సి ఉన్నా, వ్యోమనౌకలో సాంకేతిక లోపంతో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ రోదసిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తాజాగా క్రూ-10 రాకతో వారు ఐఎస్ఎస్ నుంచి వీడ్కోలు తీసుకుని భూమి పైకి చేరుకున్నారు. కాగా సునీత గురించి ఆమె కుటుంబ సభ్యులు ఏమంటున్నారో ఓసారి చూద్దాం. సునీతా విలియమ్స్‌కు అంతరిక్ష కేంద్రమే ఒక ఇల్లు వంటిదని, ధైర్యమే ఆమెకు ఊపిరి అని చెబుతున్నారు. ఆమె తమకు ఇన్నాళ్ల పాటు దూరంగా ఉన్నప్పటికీ, తనకు ఇష్టమైన పని చేస్తుండడంతో తామేమీ ఆందోళన చెందడంలేదని అంటున్నారు. ఆమెకు ఏది ఇష్టమైతే తమకు కూడా అదే ఇష్టమని స్పష్టం చేశారు. సునీత తండ్రి దీపక్ పాండ్యా, తల్లి ఉర్సులిన్ బోనీ పాండ్యా. వీరికి ముగ్గురు సంతానం కాగా, సునీత చిన్నది. ఆమెకు జె. థామస్ అనే అన్నయ్య, దీనా ఆనంద్ అనే అక్క ఉన్నారు. అమెరికాలో జన్మించిన సునీత అక్కడే చదువుకుంది. ఆ తరువాత ఆమె తండ్రి దీపక్ పాండ్యా ప్రోత్సాహంతో అమెరికన్ నేవీలో చేరారు. నేవీలో పనిచేస్తున్న సమయంలోనే మైఖేల్ జె. విలియమ్స్‌తో ఆమెకు పరిచయం ఏర్పడి అది స్నేహంగా మారింది. వీరిద్దరూ వివాహం చేసుకుని 20 ఏళ్లుగా కలిసి జీవిస్తున్నారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్ శివారులో వారు నివాసం ఉంటున్నారు. పిల్లలు లేని ఈ జంట ఒక అమ్మాయిని దత్తత తీసుకోవాలని అనుకుంటున్నారు. సునీతకు గార్బీ అనే పెంపుడు కుక్క అంటే చాలా ఇష్టం. ఆమె తరచుగా గార్బీతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటారు. 2006లో మొదటిసారిగా ఆమె తనతో పాటు భగవద్గీతను అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లారు. 2012లో ఓం చిహ్నం తీసుకెళ్లినట్టు చెప్పిన ఆమె, గణేశ్ విగ్రహాన్ని కూడా ఎప్పుడూ తనతో ఉంచుకుంటారట. సునీత మత విశ్వాసాలకు భర్త విలియమ్స్ మద్దతు ఇస్తారు. సునీత తల్లి బోనీ పాండ్యా మాట్లాడుతూ, సునీత ఎక్కువ కాలం అంతరిక్షంలో ఉండటం గురించి తమకు ఎలాంటి ఆందోళన లేదని చెప్పారు. ఆమె తన విధి నిర్వహణలో భాగంగా కష్టపడి పనిచేస్తుందని అన్నారు. కూతురు తమ నుంచి చాలా కాలం దూరంగా ఉండటం మొదట్లో కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు అలవాటైందని ఆమె తెలిపారు. సునీత తనకిష్టమైన పని చేస్తుంటే తాను బాధపడాల్సిన అవసరం లేదని, ఆమె తన ప్రయత్నాల్లో సంతోషంగా ఉందని బోనీ పాండ్యా అన్నారు. సునీతకు ప్రత్యేకించి ఎటువంటి సలహాలు ఇవ్వనని, ఎందుకంటే ఆమెకు ఏం చేయాలో బాగా తెలుసని ఆమె చెప్పారు.

## రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన ఘటనకు సంబంధించి 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డిపై కేసు నమోదయింది. నార్సింగి పోలీసులు అప్పుడు ఆయనను రిమాండుకు తరలించారు. ఈ క్రమంలో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనల సందర్భంగా జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది పేర్కొన్నారు. తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు రేవంత్ రెడ్డిపై నమోదైన కేసును కొట్టివేసింది.

కేటీఆర్‌పై కేసు కొట్టివేత

కేటీఆర్‌పై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఎంపీ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షలతో తనపై కేసు నమోదు చేశారని వాదనల సందర్భంగా కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది.

## అమరావతికి కేంద్ర సాయంపై క్లారిటీ ఇచ్చిన మంత్రి

అమరావతి: రాజధాని అమరావతికి కేంద్ర సాయంపై శాసనమండలిలో సమాధానం ఇస్తూ క్లారిటీ ఇచ్చారు మంత్రి నారాయణ.. అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ 15000 కోట్లు రుణం ఇస్తున్నాయని.. ఈ రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు.. ఈ నిధుల్లో గ్రాంట్ ఎంత రుణం ఎంత అనేది చర్చించి చెబుతాం. హడ్కో ద్వారా 11 వేల కోట్లు రుణం తీసుకుంటున్నాం. KFW అనే జర్మన్ బ్యాంక్ ఒక 5000 కోట్లు లోన్ ఇస్తుంది. మొత్తం 31 వేల కోట్లు అమరావతికి వివిధ రూపాల్లో వస్తున్నాయని వెల్లడించారు. అమరావతికి రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుందన్నారు.. ఇక, అమరావతి రైల్వే ప్రాజెక్ట్ కు అవసరమైన భూమిని ఎలా సేకరించాలనే దానిపై చర్చిస్తున్నాం. అమరావతి డిజైన్ చేసినప్పుడే స్వయం సమృద్ధి గా డిజైన్ చేశారని తెలిపారు.. ప్రస్తుతం పనులు ప్రారంభించడానికి బడ్జెట్ లో 6000 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి నారాయణ.. ప్రజలు టాక్స్ ల రూపంలో చెల్లించిన డబ్బులు అమరావతికి వాడకూడదనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు చాలా క్లియర్ గా చెప్పారని పేర్కొన్నారు.. రాజధాని కోసం తీసుకున్న రుణాలను అమరావతి పూర్తయిన తర్వాత అక్కడి భూములతో రీ పేమెంట్ చేస్తాం అన్నారు నారాయణ.. బ్యాంకుల ద్వారా డబ్బులు రావడానికి లేట్ అవుతుందని.. దీంతో, ఈ బడ్జెట్‌లో కేటాయించిన 6000 కోట్లతో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు.. అయితే, రుణాల ద్వారా డబ్బులు వచ్చిన తర్వాత బడ్జెట్ డబ్బులు క్లియర్ చేయనున్నట్టు శాసనమండలిలో వెల్లడించారు మంత్రి పొంగూరు నారాయణ..

## ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ ఉంది

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా ఉందని కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. అబద్ధాల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మించిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. కేటాయింపులకు, ఆచరణకు పొంతన లేని బడ్జెట్ ఇది అని విమర్శించారు. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం కనీసం పది శాతం హామీలను కూడా అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఇదొక అసమర్థ ప్రభుత్వమని ఘాటుగా వ్యాఖ్యానించారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదని ఆయన అన్నారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు దారుణంగా ఉన్నాయని విమర్శించారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాలను నిరాశపరిచిందని బండి సంజయ్ పెదవి విరిచారు.

రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిలా ఉంది: కూనంనేని సాంబశివరావు


రాష్ట్ర బడ్జెట్ ఉగాది పచ్చడిలా ఉందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి వాటా వెళ్లడమే తప్ప కేంద్రం నుంచి నిధులు రావడం లేదని విమర్శించారు. రూ. 6 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టినా హామీలను నెరవేర్చే పరిస్థితి మాత్రం కనిపించడం లేదని అన్నారు. ఖర్చు పెట్టకుండా ఆదాయం వచ్చే రంగాలను అన్వేషించాలని ఆయన అన్నారు. జనాభాలో సగం మందికి బడ్జెట్ ఫలాలు అందేలా లేవని అన్నారు.

## ప్రగతి రథానికి పంక్చర్ వేశారు... తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి పేకమేడలా కూల్చేస్తుందని విమర్శించారు. ఈ బడ్జెట్ ద్వారా పదేళ్ల ప్రగతి చక్రానికి పంక్చర్ చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, ఈ బడ్జెట్ పేదల కష్టాలను తీర్చే విధంగా లేదని ఆయన అన్నారు. ఢిల్లీకి మూటలు పంపించడానికి ఉపయోగపడేలా బడ్జెట్ ఉందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలను బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ జరిగిందో లేదో కాంగ్రెస్ నాయకులకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీకి సంబంధించి అంకెలు ఎందుకు మారాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.

## మిమ్మల్ని భూమి చాలా మిస్ అయింది

మొదటి పేజి తరువాయి



సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు మరోసారి పట్టుదల అంటే ఏమిటో మనకు చూపించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష అన్వేషణ అంటే మానవ సామర్థ్యాన్ని మించి సరిహద్దుల్ని దాటుకుని వెళ్లడం, కలల్ని నిజం చేసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. సునీత ఒక ఐకాన్. తన కెరీర్ అంతటా స్ఫూర్తిని ప్రదర్శించారు. వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి మేము చాలా గర్వపడుతున్నాం. కచ్చితత్వం, అభిరుచి, సాంకేతికత, పట్టుదల కలిస్తే ఏం జరుగుతుందో వారు చూపించారు"అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శ్రేణులకు పిలుపు

అమరావతి: పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరగడం తెలిసిందే. జయకేతనం పేరిట నిర్వహించిన ఈ సభ విజయవంతం ముగిసిన సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎన్డీయే పక్షాల నాయకులు, శ్రేయోభిలాషులు, సినీ పరిశ్రమ మిత్రులు తమకు శుభాకాంక్షలు తెలిపారని.. ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత శక్తిమంతంగా ఎదగడంతో పాటు, సామాన్యుల గొంతుకగా పనిచేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలు, జాతీయ సమైక్యత లక్ష్యంగా మరింత బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆయన వివరించారు. 'జయకేతనం' బహిరంగ సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క జనసేన నాయకుడికి, జన సైనికులు, వీర మహిళలకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై కనిపించకపోయినా ఎంతో మంది కార్యకర్తలు ఈ వేడుక కోసం తెర వెనుక ఎంతో శ్రమించారని, వారి సహకారం వెలకట్టలేనిదని ఆయన అన్నారు. అంతేకాకుండా, ఈ వేడుకను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడానికి సహకరించిన పోలీసు శాఖకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర పోలీసు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధికార యంత్రాంగం, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సహకారానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, ఇతర శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, వివిధ జిల్లాల నాయకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు, వైద్య సేవలు అందించిన డాక్టర్ సెల్ బృందానికి, వాలంటీర్లకు, మీడియా సిబ్బందికి, జనసేన శతఘ్ని బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన సాంస్కృతిక విభాగం, ఫుడ్ కమిటీ, స్టేజ్ డెకరేషన్ బృందం, పారిశుద్ధ్య సిబ్బందికి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సభకు స్థలం ఇచ్చిన దాతలకు, పారిశుద్ధ్య సేవలు అందించిన సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బందికి, తన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## గ్లోబలిసిటీగా హైదరాబాద్.. ట్రిలియన్ ఎకానమీ వైపు అడుగులు




హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ 2050కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్లోబల్ టెక్ హబ్ లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించింది. హైదరాబాద్ ను గ్రీన్ టెక్ సిటీగా తీర్చిదిద్దనుంది. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యంగా రూ ట్రిలియన్ ఎకానమీ వైపు అడుగులు వేస్తోంది. డిజిటల్ తెలంగాణ కోసం మాస్టర్ ప్లాన్ లో సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు పొందుపర్చింది. ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుంది. ఏఐ సిటీ కోసం 200 ఎకరాల్లో ప్రత్యేక టెక్నాలజీ సిటీ ప్రణాళిక రూపొందించారు. ఐటీఐను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చనుంది. 65 ఐటీఐలలో టాటా టెక్నాలజీ భాగస్వామ్యంతో ప్రత్యేక కోర్సులు ప్రవేశ పెట్టనున్నారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో టెక్ ట్రైనింగ్ తో10,000 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుం ది. తెలంగాణ డిజిటల్ ఉపాధి కేంద్రానికి ఆధు నికీకరణ, హైదరాబాద్ ఐటీ - ఫినిక్ రంగాల్లో ఉపాధి వృద్ధి కేంద్రంగా ఎదుగుతుంది. బయోటెక్, ఫార్మా, ఈవీ తయారీలో గ్లోబల్ తయారీ హబ్ గా తెలంగాణ మారనుంది. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంలో టెక్ స్కిల్స్ పెంచనున్నారు. యువత కోసం టెక్, ఏఐలో ప్రాథమిక స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్ ప్రారంభించనున్నారు. కొత్తగా డిజిటల్ ప్లాట్ ఫాంలపై ఉపాధి అవకాశాలను విస్తరిస్తారు. 'తెలంగాణ: చైనా ం 1' విధానంతో ఇండస్ట్రీలో ముందుండే లక్ష్యంగా ముందుకెళ్లనున్నారు.

హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ 2050కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్లోబల్ టెక్ హబ్ లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించింది. హైదరాబాద్ ను గ్రీన్ టెక్ సిటీగా తీర్చిదిద్దనుంది. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యంగా రూ ట్రిలియన్ ఎకానమీ వైపు అడుగులు వేస్తోంది. డిజిటల్ తెలంగాణ కోసం మాస్టర్ ప్లాన్ లో సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు పొందుపర్చింది. ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుంది. ఏఐ సిటీ కోసం 200 ఎకరాల్లో ప్రత్యేక టెక్నాలజీ సిటీ ప్రణాళిక రూపొందించారు. ఐటీఐను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చనుంది. 65 ఐటీఐలలో టాటా టెక్నాలజీ భాగస్వామ్యంతో ప్రత్యేక కోర్సులు ప్రవేశ పెట్టనున్నారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో టెక్ ట్రైనింగ్ తో10,000 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుం ది. తెలంగాణ డిజిటల్ ఉపాధి కేంద్రానికి ఆధు నికీకరణ, హైదరాబాద్ ఐటీ - ఫినిక్ రంగాల్లో ఉపాధి వృద్ధి కేంద్రంగా ఎదుగుతుంది. బయోటెక్, ఫార్మా, ఈవీ తయారీలో గ్లోబల్ తయారీ హబ్ గా తెలంగాణ మారనుంది. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంలో టెక్ స్కిల్స్ పెంచనున్నారు. యువత కోసం టెక్, ఏఐలో ప్రాథమిక స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్ ప్రారంభించనున్నారు. కొత్తగా డిజిటల్ ప్లాట్ ఫాంలపై ఉపాధి అవకాశాలను విస్తరిస్తారు. 'తెలంగాణ: చైనా ం 1' విధానంతో ఇండస్ట్రీలో ముందుండే లక్ష్యంగా ముందుకెళ్లనున్నారు.

## సునీతా విలియమ్స్ రాకపై ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు

భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు భూమికి చేరిన విషయం విదితమే. స్పేస్ ఎక్స్ వ్యోమనౌక 'క్రూ డ్రాగన్' లో సునీత, బుచ్ విల్మోర్ లను తిరిగి సురక్షితంగా భూమిపైకి తీసుకొచ్చింది. ఫ్లోరిడాలోని సముద్రంలో ల్యాండ్ అయిన అనంతరం స్పేస్ షిప్ నుంచి సునీతతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములను నాసా అధికారులు వైద్య పరీక్షల కోసం తరలించారు. ఈ సందర్భంగా మరో సేఫ్ ల్యాండింగ్ నిర్వహించిన స్పేస్ ఎక్స్, నాసా బృందాలకు ఎలాన్ మస్క్ అభినందనలు తెలిపారు. అయితే, వారం రోజుల పరిశోధనల కోసం అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ లు స్పేస్ షిప్ లో సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. వారిని అక్కడే వదిలేసి స్టార్ లైనర్ స్పేస్ షిప్ వెనక్కి వచ్చింది. ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన వ్యోమగాములను వాపస్ తీసుకురావడానికి తమ కంపెనీ తరఫున బైడెన్ ప్రభుత్వానికి అప్పట్లోనే ప్రతిపాదన చేశామని స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సునీత, బుచ్ లను తీసుకువచ్చేందుకు మరో వ్యోమనౌకను పంపిస్తామని బైడెన్ కు ఆఫర్ ఇచ్చామని, రాజకీయ కారణాలతో ఆయన తిరస్కరించారని మస్క్ ఆరోపించారు. తమ ఆఫర్ కు బైడెన్ అంగీకారం తెలిపి ఉంటే వ్యోమగాములు ఇంతకాలం ఐఎస్-ఎస్ లోనే ఉండిపోయే అవసరం ఉండేది కాదని అన్నారు. ఏదేమైనా సునీత, బుచ్ విల్మోర్ లు క్షేమంగా భూమికి తిరిగి రావడం సంతోషకరమని మస్క్ చెప్పారు. వ్యోమగాములను వెనక్కి తీసుకువచ్చే ఆపరేషన్ లో పాలుపంచుకున్న నాసా, స్పేస్ ఎక్స్ సిబ్బందికి మస్క్ ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలియజేశారు.

## నిన్న నన్ను.. ఇవాళ మండలి చైర్మన్‌ను అగౌరవపరిచారు: బొత్స

గుంటూరు: శాసన మండలిలో చైర్మన్ సహా వైఎస్సార్సీపీ సభ్యుల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును సీనియర్ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఖండించారు. తాజాగా మండలి చైర్మన్ మోషేన్ రాజును ప్రభుత్వం అవమానించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో మండలి చైర్మన్‌పై వివక్ష చూపించారని అన్నారాయన. శాసన మండలిలో బొత్స మాట్లాడుతూ..క్రీడా పోటీలు రెండు సభల సభ్యులకు నిర్వహించారు. శాసన మండలిని అవమానించారు. సీఎం, స్పీకర్ ఫొటోలు వేసి మండలి చైర్మన్ ఫొటో వేయకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించారు. వ్యక్తిగతంగా మండలి చైర్మన్‌ను ఇలా కించపరచడం సమంజసం కాదు. నిన్న ఉమ్మడి ఫొటోకు పిలిచి అక్కడ నాకు కుర్చీ వెయ్యలేదు. నాకు కుర్చీ వేయకుండా ప్రోటోకాల్ పాటించలేదు.వేరే వాళ్ల కుర్చీలో కూర్చోమని చెప్పారు. ఇప్పుడు ఏకంగా మండలి చైర్మన్‌ను ఇప్పుడు అగౌరవ పరిచారు.బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు. సభలో ద్రవ్య వినిమయ బిల్లుపై విపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈరోజు అసెంబ్లీలో ఆమోదించారు. రేపు శాసన మండలిలో చర్చించాలి. కానీ అజెండాలో లేకుండా ఈరోజే పాస్ చేయాలనుకోవడం సమంజసం కాదు. ఈ బిల్లు పై చర్చ జరగాలన్నది మా అభ్యంతరం. రేపు సభ లేకపోతే ఈరోజు ఆమోదించాలి. కానీ ఇప్పుడే ఆమోదించేంత అత్యవసరం ఏముంది. మీకు నచ్చినట్టు చేసుకుంటాం అంటే మాకేమి అభ్యంతరం లేదు. ఉద్యోగులకు జీతాలు రేపు ఇస్తారా..?. యనమల చెప్పినట్టు బిల్లుపై చర్చ జరగాలి.బీఏసీలో రెండు రోజులు రిజర్వ్ పెట్టింది. అలాంటప్పుడు అసలు బిల్లు చూసుకునే అవకాశమే లేకుండా చర్చ పెట్టేస్తే ఎలా..?' అని ప్రశ్నించారు.

# అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నాం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు.

తెలంగాణ బడ్జెట్ లో ఏ రంగానికి ఎంతంటే..?

వ్యవసాయ శాఖకు - రూ.24,439 కోట్లు, పశుసంవర్ధక శాఖకు - రూ.1,674 కోట్లు, నీటిపారుదల - రూ.23,373 కోట్లు, అడవులు-పర్యావరణం - రూ.1,023 కోట్లు, రైతు భరోసా - రూ.18 వేల కోట్లు, వైద్యారోగ్యం - రూ.12,393 కోట్లు, విద్యుత్ - రూ.21,221 కోట్లు, ఉపాధి కల్పన - రూ.900 కోట్లు, విద్య - రూ.23,108 కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు, పారిశ్రామిక రంగం - రూ.3,525 కోట్లు, పౌర సరఫరాల శాఖ - రూ.5,734 కోట్లు, హోంశాఖ - రూ.10,188 కోట్లు, శాంతిభద్రతలు - రూ.10,188 కోట్లు

వివిధ శాఖలకు..

ఆర్ అడ్ బీ - రూ.5,907 కోట్లు, పర్యాటక రంగం - రూ.775 కోట్లు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి - రూ.31,605 కోట్లు, పురపాలక, పట్టణాభివృద్ధి - రూ.17,677 కోట్లు, హైదరాబాద్ సిటీ డెవలప్మెంట్ - రూ.150 కోట్లు, చేనేత - రూ.371 కోట్లు, ఐటీ - రూ.774 కోట్లు, సాంస్కృతిక రంగం - రూ.465 కోట్లు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ - రూ.190 కోట్లు, క్రీడలు - రూ.465 కోట్లు

సంక్షేమం కోసం ఇలా..

స్త్రీ, శిశు సంక్షేమం - రూ.2,861 కోట్లు, మహిళా, శిశు సంక్షేమానికి - రూ. 2,862 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం - రూ.11,405 కోట్లు, మైనార్టీ సంక్షేమం - రూ.3,591 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు - రూ.22,500 కోట్లు, గృహజ్యోతి, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ కోసం

## తెలంగాణలో త్వరలో 25,190 ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్: త్వరలోనే 14,236 అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగులకు నాలెడ్జ్ సెంటర్లలో గ్రూప్-1, గ్రూప్-2 ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఫలితాలు ప్రకటించిన పరీక్షలకు సంబంధించి త్వరలోనే నియామక పత్రాలు ఇస్తామన్నారు. బడ్జెట్‌లో రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు కేటాయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఇక ఏడాదికి ఎకరానికి రూ.12 వేల చొప్పున అందుతాయని చెప్పారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం బడ్జెట్‌గా రూ.24,439 కోట్లు కేటాయించడం గమనార్హం. ఇప్పటికే మూడు ఎకరాల లోపు వారికి రైతు భరోసా నగదు జమ చేసిన సంగతి తెలిసిందే. సన్న రకం వడ్లకు రూ.500 బోనస్‌పై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన చేశారు. వానకాలం పంటకు సంబంధించి రూ.1200 కోట్ల నిధులకు ఆర్థిక శాఖ నిన్న ఆమోదం తెలిపిందని ట్వీట్ చేశారు. దీంతో త్వరలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే అవకాశం ఉంది. సన్నరకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. డబ్బులు ఎప్పుడు జమ అవుతాయా అని రైతులు ఎదురుచూస్తున్నారు. త్వరలోనే 14,236 అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగులకు నాలెడ్జ్ సెంటర్లలో గ్రూప్-1, గ్రూప్-2 ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఫలితాలు ప్రకటించిన పరీక్షలకు సంబంధించి త్వరలోనే నియామక పత్రాలు ఇస్తామన్నారు.

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్యకీలక ఒప్పందం....

"గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు. డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## క్యాన్సర్ చికిత్సకు 68 లక్షల మంజూరు

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కింద 68 లక్షలకు పైగా క్యాన్సర్ పేషెంట్లకు రూ.13 వేల కోట్ల విలువైన చికిత్స అందించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా మంగళవారం తెలిపారు. వీటిలో రూ.985 కోట్లకు పైగా విలువైన 4.5 లక్షలకుపైగా క్యాన్సర్ చికిత్సలు టార్గెట్ థెరపీల ద్వారా అందించామన్నారు. అందులో 76 శాతం గ్రామీణ ప్రాంతాల వారికి చికిత్స చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రయోజనాలన్నీ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (పీఎంజే వై ) కింద లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి జేపీ నడ్డా వివరించారు.

200పైగా ప్యాకేజీలు.. ఈ పథకం కింద రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్‌లతో సహా అనేక రకాల క్యాన్సర్‌లకు చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు 200పైగా ప్యాకేజీలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఇందులో 500పైగా మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, పాలియేటివ్ మెడిసిన్ విధానాలు ఉన్నాయన్నారు. వీటిలో సిఏ బ్రెస్ట్ కీమోథెరపీ, మెటాస్టాటిక్ మెలనోమా, క్రానిక్ మైలోయిడ్ లుకేమియా, బర్కిట్స్ లింఫోమా, సి ఏ లంగ్ వంటి టార్గెటెడ్ క్యాన్సర్ చికిత్సలకు 37 ప్యాకేజీలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

ఆరోగ్య మంత్రి క్యాన్సర్ పేషెంట్ ఫండ్

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న క్యాన్సర్ పేషెంట్లకు ఆరోగ్య మంత్రి క్యాన్సర్ పేషెంట్ ఫండ్ (హెచ్ ఎం సి పిఎఫ్ ) కింద రూ.15 లక్షల వరకు ఒకేసారి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా జనరిక్ మెడిసిన్ (మందులను) దాదాపు 217 అమ్రిత్ ఫార్మసీల ద్వారా 50-80 శాతం డిస్కౌంట్ ధరకే అందిస్తున్నట్లు వివరించారు. మొత్తం 289 ఆంకాలజీ మందులను మార్కెట్ ధరలో సగం ధరకే అందిస్తున్నామన్నారు.

డేకేర్ క్యాన్సర్ కేంద్రాలు.. ఇక 2025-26లో జిల్లా ఆసుపత్రులలో 200 డేకేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఇందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగినట్లు నడ్డా చెప్పారు. అధునాతన క్యాన్సర్ ట్రీట్‌మెంట్‌కు దేశంలోని వివిధ ప్రాంతాలలో 19 రాష్ట్ర క్యాన్సర్ సంస్థలు, 20 తృతీయ క్యాన్సర్ సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తాం

మొదటి పేజి తరువాయి

సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రీన్ ఫీల్డ్ గురించి ఇప్పటికే చర్చించాం. బ్రౌన్ ఫీల్డ్ కింద ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని అనుకున్నప్పుడు... కేంద్ర, రాష్ట్ర నిబంధనల ప్రకారం వీవీఐటీ ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని కోరడం జరిగింది. వారికి 50 ఎకరాల భూమి ఉంది. 4,75,278 చ.అడుగుల బిల్టప్ ఏరియా ఉంది. సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేటర్ సెంటర్స్ ఉన్నాయి. 11 యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి. సుమారు 700 మంది సిబ్బంది ఉన్నారు. 9,200 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సొసైటీ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. వీవీఐటీని వీవీఐటీయూగా మార్చాలని కోరారు. అది కూడా 2016 యాక్ట్ కింద కన్వర్ట్ చేయాలని కోరారు. ఈ యాక్ట్ గ్రీన్ ఫీల్డ్ అంటే కొత్త యూనివర్సిటీ, మరొకటి బ్రౌన్ ఫీల్డ్.. అంటే కన్వర్షన్. వీవీఐటీ కన్వెర్షన్ కింద బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీ గా గుర్తించాలని కోరడం జరిగింది. యూనివర్సిటీ ఎప్పుడు వచ్చినా చట్టసభల్లో యాక్ట్ కింద సవరణ చేసి యూనివర్సిటీ పేరును ఇంక్లూడ్ చేయాల్సిన అవసరం ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

## మంద కృష్ణతో విభేదాలు లేవు మంద కృష్ణతో మంచి సంబంధాలు ఉన్నాయి

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఎక్కువగా విశ్వసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం గట్టి వాదనలు వినిపించిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట ఎస్సీ వర్గీకరణను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎస్సీలకు న్యాయం చేయాలని బలంగా సంకల్పించానని, అందరితో సమన్వయం చేసుకుంటూ శాసనసభలో ఏకాభిప్రాయం సాధించామని ముఖ్యమంత్రి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకించే సాహసం ఎవరూ చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానం పెట్టాలని 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తాను చెప్పానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్రానికి తీర్మానం పంపించాలని కోరామని ఆయన అన్నారు. తీర్మానం ప్రవేశపెడితే తనతో పాటు సండ్ర వెంకటవీరయ్య, సంపత్‌లను సభ నుండి బహిష్కరించారని ఆయన తెలిపారు. తాము పెట్టిన తీర్మానాన్ని విధిలేని పరిస్థితుల్లో అప్పట్లో సభ ఏకగ్రీవంగా ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పి ఏనాడూ తీసుకువెళ్లలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్

త్వరలో ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. పిల్లలను కోచింగ్‌లకు సన్నద్ధం చేయాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విదేశాలకు కూడా పంపించాలని ఆయన అన్నారు. ఎల్లప్పుడూ మన ఊర్లోనే, మన ఇళ్లలోనే ఉండకుండా విదేశాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

# వలిగొండ ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు విధులకు హాజరుగాని సీనియర్ అసిస్టెంట్ మానస మరియు ఫార్మసిస్ట్ జగదీష్ లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.సమయ పాలన పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఓపిని తనికీచేశారు.ఆసుపత్రి కి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా 01 డెలివరీలు మాత్రమే చేశారని వాటిని పెంచాలని సూచించారు.

## విద్యార్థులకు పరీక్ష

## ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేసిన 1986-87 బ్యాచ్ బీర్కూర్.




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులైన 1986-87 బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులు నేడు బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెన్నులు,పరీక్ష ప్యాడ్ లు సంబంధింత సామగ్రి పంపిణీ చేశారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు ఈ నెల 21వ తారీఖున 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి కావున విద్యార్థులు పరీక్షలు భాగా రాసి బీర్కూరు మండలానికి ఈ పాఠశాలకు అలాగే మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి మీ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంఇఓ వెంకన్న,ఇన్చార్జి ప్రిన్సిపాల్ శివరాం,రాధాకృష్ణ,కృకయ్య, ప్రవీణ్ కుమార్,పరమేష్,అశోక్,వెన్నం శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు పోగు పాండు.




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన లో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలలోని నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం స్కీం ను ప్రారంభించటం జరిగింది అని యూత్ కాంగ్రెస్ నాయకులు పోగు పాండు అన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి గారి ఆదేశానుసారం బీర్కూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది అలాగే నిన్న అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్లు ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోయెల ఉన్నాయని బీర్కూరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బీర్కూర్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజీవ్ యువజన వికాస్, ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు లపై సీఎం చరిత్రలో నిలిచిపోయేలా నిర్ణయం తీసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ అధ్యక్షుడు ఐనాల సాయిలు,అన్నారం అధ్యక్షుడు సాయిలు, బరంగెడ్గి అధ్యక్షుడు హన్మగొండ,అనిల్,శ్రీనివాస్,బైరాపూర్ యూత్ ప్రెసిడెంట్ అజయ్,సంబాపూర్ బంగారు రవి, హన్మాండ్లు,రామచందర్,పీరయ్య,విఠల్,జగన్, సాజిద్,పిరుగొండ,సతీష్,రాందాస్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## బీర్కూర్ లో ఈ నెల 22 న తై బజార్ వేలంపాట.


గ్రామ పంచాయతి కార్యాలయము బీర్కూర్ మండలము: బీర్కూర్ ,జిల్లా:కామారెడ్డి
నెం.గ్రా.పం.వేలము/2025-26 తేది: 15.03.2025
వేలము ప్రకటన
ఇందుములముగా సమస్త గ్రామ ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా బీర్కూర్ గ్రామ పంచాయతికి చెందిన ఈ క్రింద తెలుపబడిన తైబజారు వేలము 2025-26 సంవత్సరమునకు గాను వేలము తేది:22.03.2025 నాడు శని వారం రోజున ఉదయం 11.00 గం!! లకు గ్రామ పంచాయతి కార్యాలయము ఆవరణలో శ్రీమతి . s లత ప్రత్యేక అధికారి (తహశీల్దార్ - బీర్కూర్ ) గారి అధ్యక్షతన బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గలవారు ఇట్టి వేలములో పాల్గొనగలరు.
వేలము వివరములు
1. తై బజార్ వేలము
ధరావత్తు డిపాజిట్ వివరములు:

బీర్కూరు, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రం లో ఈ నెల 22న తై బజార్ వేలం వేయనున్నట్లు ప్రత్యేక అధికారి లత ఓ ప్రకటన ద్వారా తెలోయారు. తై బజార్ వేలం లో పాల్గొనే వారు ముందుగా 50,000 రూపాయలు డిపాజిట్ చేయాలని సూచించారు ఈ తై బజార్ 01.04.2025 నుంచి 31.03.2026 వరకు ఉంటుందని అన్నారు. ఆసక్తిగలవారు తై బజార్ వేలంపాటలో డిపాజిట్ సొమ్ము చెల్లించి పల్గొనవచ్చని తెలిపారు.

## తెలంగాణ జాగృతి కృషి ఫలితమే అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం

### తెలంగాణ జాగృతి - తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు తోట హరీష్ గౌడ్ యువజన నాయకులు బొగ్గుల సాయి కృష్ణ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు హరీష్ గౌడ్ యువజన నాయకులు బోగ్గుల సాయి కృష్ణ ఆధ్వర్యంలో బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఈ యొక్క బీసీ బిల్లు వేరువేరుగా ప్రవేశ పెట్టడం కృషిచేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించి, దానిని నీరుగార్చే ప్రయత్నం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ బతుకమ్మ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క గారి సారథ్యంలో ప్రతి జిల్లాలోనూ వివిధ కుల సంఘాల ప్రతినిధులను కలుపుకొని చేసిన ఉద్యమ ఫలితమే నిన్నటి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం తెల్పడమని తెలంగాణ పెద్దపల్లి జిల్లా తరుపున గర్వంగా తెలుపుతున్నాము.ఆనాడు మలిదశ ఉద్యమంలో బతుకమ్మని నెత్తిన పెట్టుకొని ఊరూరా తిరుగుతూ బతుకమ్మని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తూ తెలంగాణ ఉద్యమంలో నారీ శక్తిని, మహిళలను ఏకం చేసి తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కల్వకుంట్ల కవితక్క కృషి ఏ విధంగా అయితే ఉందో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లులో కూడా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క కృషి 100% ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బీసీ కుల సంఘాల నాయకులతోని బీసీ వాదులతోనే కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అసెంబ్లీలో బీసీల మూడు బిల్లులు పెట్టాల్సిందేనని పోరాటం చేసి విద్య కోసం ఒక బిల్లు, ఉద్యోగం కోసం ఒక బిల్లు, రాజకీయం కోసం ఒక బిళ్ళుగా మూడు వేరువేరుగా మూడు బిల్లులని 42 % శాతంగా పెట్టాలని ఉద్యమం చేసిన కవితక్క ఉద్యమ ఫలితమే ఈరోజు అసెంబ్లీలో వేరువేరుగా బీసీ బిల్లు రావడం విద్య ,ఉద్యోగం, రాజకీయం మూడు బిల్లులు ఆమోదం పొందడం అనేది తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు తోట హరీష్ గౌడ్,యువజన నాయకులు బొగ్గుల సాయి కృష్ణ హర్షం వ్యక్తం చేస్తూకల్వకుంట్ల కవితక్క గారికి కృతజ్ఞతలు తెలియజేసి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల పైన కూడా తెలంగాణ జాగృతి ఎప్పటికప్పుడు పోరాటం చేస్తుందని, ప్రజాక్షేత్రంలో బడుగు, బలహీన వర్గాల తరపున ఎప్పటికప్పుడు నూతన వరవడితో ఉద్యమాలను తెలంగాణ జాగృతి ద్వారా చేపడతామని తెలుపుతూ కల్వకుంట్ల కవితక్క సారథ్యంలో ముందుకు వెళ్తామని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు సకినల ప్రతాప్, బొడ్డు రమేష్, గుర్రం సాగర్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



## సాయి దుర్గా తేజ్ తెలంగాణ ఫ్యాన్స్ అధ్యక్షునిగా నాంపల్లి రవీందర్

తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేదవారికి నేనున్నా అన్న ధైర్యంనీ నింపుతూ యువతకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని మనోధైర్యాన్ని నింపుతూ వస్తున్న నాంపల్లి రవీందర్ నాకు సహకరించి బాధ్యత అప్పగించినా కాస రాజు పటేల్ గారికి మరియు అల్ ఇండియా మెగాస్టార్ చిరంజీవి యువత అధ్యక్షులు రావణం స్వామి నాయుడు గారికి ఉప అధ్యక్షులు కరాటే ప్రభాకర్ అన్న గారికి నా తోటి మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ అందరికీ పేరు పేరునా నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఆటంకాలు ఉండవద్దు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): గ్రామాలకు మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలనికలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఆటంకాలు ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, ల్యాబ్ ను పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని ఓహెచ్ఎస్ఆర్ లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజూ నాలుగు సార్లు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదు.పూర్తిగా తెలుసుకోవాలన్నారు. త్రాగునీరు వెళ్లని గ్రామాలకు.మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.తనిఖీలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీరులు జానకి, శేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువశక్తి వికాసం పేరుతో 6000 కోట్లతో నిరుద్యోగులకు ఉత్సాహాన్ని నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదేల రామారావు (శుభోదయం న్యూస్): భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని ఈ యొక్క రిజర్వేషన్లు కుల గణన రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ 42% చట్టబద్ధత కల్పించి తెలంగాణ బీసీ లకు న్యాయం జరిగేలా కృషి చేసినందుకు మరియు ఎస్సీ వర్గాల ఎన్నో ఏళ్ళ సుదీర్ఘ పోరాటమైన ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి కి వరంగల్ కాంగ్రెస్ భవన్లో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది మరియు మిఠాయి తినిపించడం జరిగింది అందులో భాగంగా డప్పు సప్పులతో సంబరాలు జరుపుకున్నాం కాంగ్రెస్ అభిమానులుపేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ గూగులోత్ రవీందర్ నాయక్డిసిసి ఎస్టీ సెల్ చైర్మన్ వరంగల్ జిల్లా

## ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణ లపై సంబరాలు




పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన లపై ఈరోజు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంబరాలలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రివర్యులు గౌరవ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పరకాల శాసనసభ్యులు గౌరవ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పరకాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కులగణన లపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి..ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రివర్యులు దామోదర నరసింహ పొన్న ప్రభాకర్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి డప్పు చప్పులతో సంబరాలు జరుపుకున్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే ఆధారంగా బీసీలకు 42% శాతం విద్య ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పిస్తూ ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు ఈరోజు పరకాలలో భారీ ఎత్తున పాలాభిషేకం చేయడం జరిగింది అని అన్నారు అలాగే ఎస్సీ వర్గీకరణ బిసి కులగణన లపై చట్టబద్ధత కల్పించిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు గౌరవ రేవంత్ రెడ్డి 30 సంవత్సరాల పోరాట ఫలితం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఎఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలువురు రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో



పరకాల నియోజకవర్గంలో (శుభోదయం న్యూస్) : మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 33 జిల్లాల పొలిటీ బ్యూరో సభ్యులు కోర్ కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు మహిళా జాతీయ అధ్యక్షురాలు రాష్ట్ర అధ్యక్షురాలు దశాబ్దాల 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటం గ్రహించి ఏబిసి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలపడానికి ఈరోజు రవీంద్ర భారతి దగ్గర సమావేశం కావడం జరిగింది

## ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### సీనియర్ అసిస్టెంట్, ఫార్మాసిస్టుకు శోకాజులు - జిల్లా కలెక్టర్ హనుమంతరావు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు.అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు.ఓ.పి రిజిస్టర్ ని పరిశీలించారు.ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు,సిబ్బంది గురించి ఆరా తీశారు.వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది.జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.అత్యవసర



విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు.సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణ వరదలేశ్వరరావు ఆధ్వర్యంలో కులగణన వర్గీకరణ సంబరాలు



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : వరంగల్ కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలనుసారం తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు చారిత్రాత్మక బిల్లులు, బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించినందుకు జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ బిల్లు తో పాటు,బీసీ రిజర్వేషన్ ను ఆమోదింపజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభ లో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి,మంత్రి వర్గం అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు జన్ను అరుణ్, దుపం సంపత్, దామెర సర్వేషం, బిల్ల శ్రీకాంత్, జన్ను రవి, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు, కరాటే ప్రభాకర్, జెంజిరాల వేణు, గోదాటి అనిల్, అందే సునీల్, గజ్జెల లింగమూర్తి,



బోలుగొడ్డు శ్రీనివాస్, జన్ను శ్యామ్, భైరబోయిన చంద్రమౌళి, బైరి రామేశ్వర్, ఉమేందర్, ఎండీ మస్తాన్, ఎండీ ఇమ్రాన్, రాచర్ల శ్రీనివాస్, రామ యాదగిరి, తోట బాలరాజు, రాముల బాబు, చిరంజీవి, సుదర్శన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ విజయం
## కోదాడ ఆధ్వర్యంలో కార్మికులకు అల్పాహారం పంపిణీ



కోదాడ మార్చి 19 శుభోదయం న్యూస్: వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో దాతల సహకారంతో బుధవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని కార్మికులకు మరియు రోగులకు, అలాగే శనగల రాధాకృష్ణ అనాధ వృద్ధాశ్రమం నందు వికలాంగ వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ విషయం ప్రెసిడెంట్ జల్లా జనార్దన్ రావు మాట్లాడుతూ. అల్పాహార పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాత అయినటువంటి ప్రదీప్ కుమార్ శ్వేత ల కుమారుడి అభిజ్ఞ పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ. వాసవి క్లబ్ విజయం తరపున వారి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విధంగా ప్రతి ఒక్కరు దాతలుగా ముందుకు వచ్చి పేదవారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పైడిమర్రి సతీష్, జెడ్ సి. గుండా ప్రవీణ్ కుమార్, వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ జల్లా జనార్దన్ రావు, సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుమర్ల పూడి శ్రీహరి, ఆర్యవైశ్య పెద్ద ఓరుగంటి పాండు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

శుభోదయం ప్రతినిధి శంకర్పల్లి, మార్చి 19 శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోనిన్న మధ్య రాత్రి అందాజ 01 గంటల సమయంలో హర్ష వర్దన్ రెడ్డి (30) పిల్లిగుండ్ల గ్రామ నివాసి, సుబిషి కనస్ట్రక్షన్ శంకరపల్లి లో సైటు ఇంజినీరుగా పనిచేస్తూ తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న సమయంలో బుల్కాపూర్ రైల్వే అండర్ పాస్ దాటగానే గుర్తు తెలియని వాహనం వెనకవైపు నుండి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్ కి ఢీ కొనడంతో తలకి మరియు ఇతర శరీర బాగాలకు బలమైన గాయాలు తగలటంతో, చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యంలోనే చనిపోయాడు. ఇట్టి విషయమై మృతని సోదరుడు ధృవ తేజ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినారు. ఇట్టి సందర్భంగా ద్విచక్ర వాహణదారులంతా హెల్మెట్ తప్పని సరిగా దరించాలని శంకరపల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## త్రాగునీటి సమస్య ని నివారించేందుకు
## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలి -సిపిఎం డిమాండ్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) వలిగొండ పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చూపేందుకు భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహాలు డిమాండ్ చేశారు.బుధవారం వలిగొండ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సర్వేనెంబర్ 29లో నీటి ఏర్దడి ఏర్పడడం తో ఆ ప్రాంతంలో ఉండే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతూ పక్కనున్న పంట పొలాల బావుల వద్ద నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వెంటనే నూతన మోటర్ ను నిర్మించేందుకు ప్రత్యేకమైన ట్రాన్స్ఫార్మర్ మరియు విద్యుత్ లైన్ ను వేయాలని, ఆ వార్డులో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వీటి పరిష్కారం కై వెంటనే చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పట్టణంలో 12,14 వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిండిపోయి నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని వలిగొండ పట్టణంతోపాటు మల్లేపల్లిలో అసంపూర్తిగా ఉన్న విద్యుత్ దీపాలను పూర్తిస్థాయిలో బిగించాలని డిమాండ్ చేశారు.1,2వ వార్డులతో పాటు పట్టణంలో వివిధ చోట్ల పైపులైన్లు ఎక్కడికక్కడ పగిలిపోయి నీరు రోడ్లపై వృధాగా పారుతుందని వెంటనే లీకేజీలను అరికట్టాలని డిమాండ్ చేశారు సాయినగర్ లో భీమలింగం కాల్వకు ఇరువైపులా గోడలను నిర్మించాలని అన్ని వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటిసభ్యులు,పట్టణ సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్,నాయకులు వేముల లక్ష్మయ్య, కర్నాటి వెంకటేశం, శీలం ఇందిర,పట్టణ ప్రజలు లక్ష్మీనారాయణ, దామోదర్ గుప్తా,శ్రీనివాస్,శేఖర్, వెంకటేశం,పద్మ,సునీత,మంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం
## -పర్లగోర్లమోడీ రాందేవ్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) విద్యారంగానికి కేటాయించిన 23108 కోట్లలో ఎంప్లాయిస్ జీతాలకే 22 వేల కోట్లు పోతాయి,అణిచివేత ఎక్కువైతే తుపాకులు పట్టే రోజులు వస్తాయి విద్యారంగాన్ని అనిచివేస్తే ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో మిలిటెంట్ ఉద్యమాలు ఉంటాయి.బడ్జెట్లో విద్యారంగానికి నిధులుకేటాయించకుండా అన్యాయం చేశారని వేలాదిమంది విద్యార్థులతో భువనగిరి ప్రభుత్వం జూనియర్ కాలేజీ నుంచి ప్రిన్స్ చౌరస్తా వద్దకి ర్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు.బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 5.5 అంటే 23108 నిధులు కేటాయించడం అన్యాయం రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలంటే కేవలం 5.5 శాతం నిధులు కేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఊసే లేదు ప్రభుత్వానికి స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా ఈ ప్రభుత్వాలు చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిధులు కేటాయించలేదు మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అని చెప్పి దాన్ని గోవింద కొట్టారు యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడుతున్నారు ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 15 నుండి 20% నిధులు కేటాయించాలి పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని అన్నారు లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులను గెలవుట్ చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, మధు, ఎండి నిహాల్, సిద్ధార్థ, వాసు, మణికంఠ, రమాదేవి, మల్లేశ్వరి, ఉదయ్ శ్రీ, విగ్నేశ్వరి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి
## పాలాభిషేకం చేసిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



తెలంగాణ స్టేట్ బ్యూరోకడిదల రామారావు, (శుభోదయం న్యూస్): పకడ్బందీగా కుల గణన పూర్తి చేససి బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం అన్ని కులాలకు న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తపరచిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి బీసీ బిల్లు ఘనత కాంగ్రెస్ కే చెల్లుతుంది ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని కుడా చైర్మన్ తెలిపారు పది సంవత్సరాలలో ఏనాడూ బీసీ బిల్లు ఊసే ఎత్తని కెసిఆర్ బీసీ బిల్లును కేంద్ర బిజెపి అడ్డుకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు. ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలన్నీ నెరవేరుస్తాం. ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి
## బట్టి విక్రమార్క మంత్రి సీతక్క చిత్ర పటాలకు
## పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన ప్రజా ప్రభుత్వనికి క్యాబినెట్ మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలంగాణ రాష్ట్రం అవలంభించిన కుల గణన యావత్తు భారతదేశానికే ఆదర్శం.బుధవారం రోజు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గౌరవ పెద్దలు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడాకుల అశోక్ సూచనల మేరకు, మంగపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోద ముద్ర తెలిపిన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన పాలాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పిస్తూ, అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ పెద్దలు ఏనుములు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు .ఈ సందర్భముగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వపాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి మేమెంతో మాకంత అనే విధంగా కచ్చితంగా ఏకగ్రీవ తీర్మానం ఆమోదం పొందడం పట్ల సంతోషం వ్యక్త పరుస్తున్నాం అని అన్నారు ఈకార్యక్రమంలో.....మండలం లోని జిల్లా నాయకులు , మండల నాయకులు,మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన
## బి ఆర్ఎస్ జిల్లా నాయకులు దుర్గం రమణయ్య



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):బుధవారం తాడ్వాయి మండలంలో హిందూ ముస్లిం సోదరి భావంతో అన్న దమ్ములలెక్క కలిసి ఉండాలని రంజాన్ మాసంలో ఆచరించే పవిత్రమైన ఇఫ్తార్ విందును దుర్గం రమణయ్య ఆధ్వర్యంలో తాడ్వాయి మసీద్ సన్నిధిలో వారికి మా బిఆర్ఎస్ తరపున విందు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యూత్ నాయకుడుచీమల శ్రావణ్ బిఆర్.ఎస్.వినాయకుడు కొత్తూరు రోహిత్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు దుర్గం నవీన్ మరియు మనుకొండ నవీన్ తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్ ముదిరాజ్( ఆర్ టి ఎం )

## ఎస్.ఎస్.సి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ
## నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు కోసం నా వంతు కృషి చేస్తా
## కాంగ్రెస్ పార్టీ నాయకులు వసీమ్ అక్రమ్



రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) మగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని 1వ డివిజన్ పరిధిలో గల విలేజ్ రామగుండంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు సమీపించడంతో కాంగ్రెస్ నాయకులు వసీమ్ అక్రమ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు అందజేసిన వసీం అక్రమ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించాడు. అదేవిధంగా ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వసీం అక్రమ్ మాట్లాడుతూ విలేజి రామగుండంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయిన తర్వాత వేసవి సెలవుల్లో ఖాళీగా ఉండకుండా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందజేయడంతో పాటు పదవ తరగతి పరీక్షల్లో మొదటి 5 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ వరకు వారి పై చదువుల కోసం తాను ప్రోత్సహిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పాఠశాలలో ఫేర్వెల్ డే సందర్భంగా ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ఎం.ఈ.ఓ జి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ మాజీ కార్పొరేటర్ బొమ్మక రాజేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, శ్రీనివాస్, తులసి, ఉమారాణి, లక్ష్మణ్, వాజిదా, స్వరూప్ చందు, అనిత, కవిత, సోఫున్నీస తో పాటు కాంగ్రెస్ నాయకులు కే.ప్రేమ్, ఏ.సదానందం, ఎస్.సతీష్, బి.ప్రణయ్, సజ్జు, రవి, మున్న, సాయి, శ్రీకాంత్, సల్మాన్, సోను, ఉబెద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి భయలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
## ఒత్తిడి నీ అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి డీసీపీ కరుణాకర్
## యువతకి వాలీబాల్ కిట్స్ పంపిణి



రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) పోలీసులు–మీకోసం లో భాగంగా ఓదెల మండలంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ– విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ –ఓదెల పాఠశాలలో నిర్వహించడం జరిగింది. అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ హాజరై విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి కర్ణాకర్,పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ గారి చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్బంగా డీసీపీ మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డి సి పి విద్యార్థులకు



అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు.ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారు.వారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు. కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు.కనగర్తి, ఓదెల, పోత్కపల్లి మండలాలకు చెందిన యువతకి వాలీబాల్ కిట్స్ అందజేయడం జరిగింది.డిసిపి,ఏసిపి ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈకార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ, హరి ప్రసాద్ జిహెచ్ఎంఈఓ జి అంజన్ కుమార్, అనిత సైకియాట్రిస్ట్, లక్ష్మీనారాయణ ఇన్చార్జ్ హెచ్ ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబయ్య జి హెచ్ ఎం పి హెచ్ ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహెచ్ఎం, జడ్.పి.హెచ్.ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, ఈ జె సర్వోత్తమ్ రెడ్డి ఇన్చార్జి హెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ గుంపుల, జి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి, కేజీబీవీ స్కూల్ ఓదెల, మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ అభిమతంతో
## సమాజంలో గుర్తింపు సాకారం : తహసీల్దార్ అర్జున్ నాయక్



రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : సేవే అభిమతంగా నిర్వహించే కార్యక్రమాల ద్వారా స్వచ్ఛంద సంస్థలకు సమాజంలో గుర్తింపు సాకారమవుతుందని మండల తహసీల్దార్ ఎం అర్జున్ నాయక్ అన్నారు. బుధవారం రెంటచింతల ప్రధాన రహదారి పక్కన మీ సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని సీనియర్ టీడీపీ నేత గొంటు ఆదిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ వేసవి ఎండల నేపథ్యంలో బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమన్నారు. గత ఆరు సంవత్సరాలుగా వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజల దాహర్తి బాధలు తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని కోరారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా చలివేంద్రం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిరువురికి,చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన దాత గూలి శ్రీనివాసరెడ్డికి ఫౌండేషన్ నిర్వాహకులు పేరం చెన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపి శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు నాసరరెడ్డి, విఘ్నేష్, నాసరయ్య, అభిరామ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంట సాగుపై రైతు అవగామను సదస్సు



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్ ): గోస్పాడు మండలంలోని యాళ్ళూరు గ్రామంలో పతంజలి ఫుడ్స్ మిటెడ్ మరియు ఉద్యాన శాఖ నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ పంటసాగులో ఆయిల్ ఫామ్ స్కీమ్ ద్వారా అందించే సబ్సిడి ప్రయోజనాల గురించి వివరించారు. ఆయిల్ పామ్ పంట సాగుచేసుకొనే రైతులు ఎకరాకు 57 మొక్క లు చొప్పున సంవత్సరం వయసు గల మొక్కలను ఉచితంగా అందిస్తారు. అలాగే ఒక హెక్టారుకు ఒక సంవత్సరానికి రూ. 10,500 /- చొప్పున 4 సంవత్సరంల పాటు ఆయిల్పామ్ పంట కయ్యే ఎరువుల ఖర్చుకు, అంతర పంటల సాగు కొరకు ప్రోత్సాహకంగా అందిస్తారు.ఈ మొక్కలు వేసుకుంట నాలుగు సంవత్సారం నుండి దిగుబడినిస్తుంది. అలాగా 25 సం. ల పాటు నెలల దిగుబడినిస్తూ సంవత్సరానికి లక్ష నుండి లక్ష యాభై వేల వరకు ఒక ఎకరానికి పొందవచ్చు. ఈ పంట వేసుకోవడానికి నీటి వసతి కలిగి ఉండాలి ఆసక్తి గల రైతులు తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదిస్తే పతాంజలి కంపెనీ సిబ్బంది మరియు ఉద్యాన శాఖ ద్వారా సభ్యులను అందిస్తారు. ఈ కార్యక్రమానికి మండల ఉద్యాన అధికారి శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి స్వప్నిక,డిఆర్సి వ్యవసాయ అధికారి ప్రభావతమ్మ,పతాంజలి జిల్లా మేనేజర్ మహాదేవయ్య పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ చేతి వృత్తిదారులకు
## ఉచిత పరికరాలు ఉచిత కరెంటు ఇవ్వండి
## బిసి జన సైనికులు చిరంజీవులు నరసింహారావు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: జనసేన బిసి నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ పై ప్రత్యేక దృష్టి పెట్టి చేతి వృత్తి పరికరాలు ఉచిత కరెంటు ఏర్పాటు చేయాలని అదేవిధంగా కూటమి ప్రభుత్వానికి మా నాయి బ్రాహ్మలు అధిక సంఖ్యలో సహకరించారని ఇది దృష్టిలో పెట్టుకొని నిరంతరం శ్రమ చేసే చేతి వృత్తిదారు లకు సహకరిస్తారని జన సైనికుడిగా కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## ఎండిపోయిన పంటలకు సర్వే చేసి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి....

### అఖిలాభారత కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్



శుభోదయం న్యూస్, సంగెం :సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో ఎండిపోయిన పంటలను వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించడం జరిగింది పై అధికారుల ఆదేశం మేరకు వ్యవసాయ అధికారి ఏవో యాకయ్య, ఆర్టికల్చర్ ఆఫీసర్ తిరుపతి, ఏ ఈ ఓ సాగర్ రైతులను కలుసుకొని ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతుల నుండి ఏ విధంగా ఎండిపోయాయని తెలుసుకోవడం జరిగింది ఈ దేవాదుల ప్రాజెక్టు కాల్వ ద్వారా నీళ్లు ఇస్తే మా పంటలు ఎండిపోకుండా ఉండేటివి అని విలువైన భూమిలో మేము కెనాల్ కు కాల్వ కింద భూములు ఇచ్చినాము కాలువలు తీసినప్పటినుండి నేటి వరకు నీరు అందించ



లేకపోతున్నారు ఇరిగేషన్ ప్రాజెక్టు వారు మా బాధలు ఎవరితోని చెప్పాలని మేము పంటలకు పెట్టుబడి పెట్టి ఎంతో నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ కెనాల్ ద్వారా నీళ్లు అందించి మా పంటలకు కాపాడాలని రైతులు కోరుకున్నారు. వ్యవసాయ అధికారులు నీరు లేకనే పంటలు ఎండిపోయాయని తక్షణమే అధికారులకు తెలియజేసి ఈ దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తే పంటలు ఎండిపోకుండా ఉండేటివి అని రైతులకు చెప్పడం జరిగింది ఇప్పటికైనా పాలకులు వెంటనే ఈ దేవాదుల ప్రాజెక్టు ద్వారా బొల్లికుంట నుంచి మొదలుకొని తీగరాజుపల్లి చివర వరకు ఈ కాలువల ద్వారా నీరు వెంటనే అందించి సాగునీరు సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులు అధికారుల మీద ఉన్నది ఈ ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీరందించకపోతే రైతులందరినీ సమీకరించి ఎక్కడికి అక్కడ ప్రజా ఆందోళన చేపడుతాం దీనికి పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులు బాధ్యత వహించాలి. ఈ కార్యక్రమంలో గోనే రామచందర్, జక్కా అశోక్,రైతులు గుండెబోయిన ఎల్లగౌడ్,మొక్కల సంపతి,మొక్కల లింగమూర్తి, భానుక రాములు,గుగులోతు హరి, గజ్జల భాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమం లో అన్నదానం.




మునగాల: (శుభోదయం న్యూస్) : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన గంగూరి సంతోష్ తేజ దంపతుల కుమారుడు గుహాన్ను చౌదరి పుట్టిన రోజు సందర్భంగా. ఆశ్రమంలో ఉన్న అనాధ వృద్ధుల మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత సంతోష్ మాట్లాడుతూ. మా బాబు పుట్టిన రోజు సందర్భంగా అనాధ వృద్ధుల మధ్యన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాగే గత 25 సంవత్సరాలు గా. ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ సేవలు మరువలేనివి అని ముఖ్యంగా ఈ ఆశ్రమం వెలుగులోకి రావడానికి సామాజిక ఉద్యమకారులు డాక్టర్. వేమూరి సత్యనారాయణ కృషి అభినందనీయం అన్నారు. అలాగే ఈ ఆశ్రమానికి బుధవారం సూర్యాపేట పట్టణానికి చెందిన బోలగాని మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు బిక్షపతి ఉమ దంపతులు కమల హాస్పిటల్ వారు త్రిశక్తి వనితా గ్రూప్ సహకారంతో ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయ, ముత్తవరపు రమేష్ త్రిశక్తి, గ్రూప్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి కృష్ణ మూర్తి, గుడుగుంట్ల విద్యాసాగర్ దంపతులు సీనియర్ సిటిజన్స్, ఆరె రామకృష్ణ రెడ్డి, ముస్కుల గోవింద రెడ్డి ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న...

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయ లక్ష్మి...



మునగాల. (శుభోదయం న్యూస్) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులర్పిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భారతదేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగానిలిచిన మన మల్లు స్వరాజ్యం సమాజానికి చేసిన సేవలకు అందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారు చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత ఏర్పడింది పేదల హక్కులు కాపాడటమే కాకుండా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అంతం వారు చేసిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు యువత కోసం చేసిన కార్యాలు మన అందరికీ మార్గదర్శకంగా నిలిచాయి ప్రతి మహిళా ప్రతి పేదవాడు సమాజంలో సమాన హక్కుల పొందాలని ఆమె ఎప్పటికప్పుడు చెప్పేవారు ఆమె చేసిన కృషి వల్ల ఈ సమాజంలో మార్పులు మొదలయ్యాయి మల్లు స్వరాజ్యం గారి పని పోరాటాలు మన వంతు బాధ్యతలు గుర్తుచేస్తాయి ఈరోజు ఆమెను స్మరించుకుంటూ ఆమె చూపిన మార్గంలో మనమందరము నడుచుకుంటూ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆశిస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో సాయమ్మ , రేణుకా , నాగమ్మ , మణెమ్మ , సునీత ఇంకా పలువురు మహిళలు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికారానికి ఇది తొలిమెట్టు

### బీసీ బిల్లు కలను సాకారం చేసిన సీఎంకు కృతజ్ఞతలు

### తెలంగాణ బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్.



కోదాడ , మార్చి 19 శుభోదయం న్యూస్ : బీసీలకు విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా మని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో చట్టబద్దం చేస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణన, బీసీలకు రా వాల్సిన ప్రయోజనాలపై 1950లో వేసిన కాకా కాలేల్కర్ కమిషన్ మొదలుకొని బీపీ మండల్ కమిషన్ వరకు బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ల వాటాను తేల్చా లని సిఫార్సు చేసినప్పటికీ ఏ ప్రభుత్వమూ ముందుకు రాకపోవడం శోచనీయమన్నా రు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వే షన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొ ని. అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. బీసీలు రాజ్యాధికారాని కి చేరువ కావడానికి ఈ నిర్ణయం మొదటి మెట్టులా భావించాలన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చేసి తదుపరి కార్యాచరణ కోసం కేంద్రానికి పంపి చేతులు దులుపుకు న్నట్లుగా కాకుండా, బీసీ బిల్లుకు చట్టబద్ధత రావాలంటే బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలి. ఆర్టికల్ 31 (సీ) ప్రకారం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తేనే బిల్లు షెడ్యూల్ 9 లో చేరి చట్ట బద్ధత వస్తుందని ఆ దిశవైపుగా రాష్ట్ర ప్ర భుత్వం అన్ని పక్షాలను కలుపుకొని పోయి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. తమి ళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతు న్నాయని, అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత రిజర్వేషన్ బిల్లులో ఆక్షేపనలు లేకుండా అత్యంత పకడ్బందీగా బిల్లును రూపొందించడం వల్లే కేంద్రం ఆమోద ముద్ర వేయాల్సి వచ్చిందని, అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా బిల్లు ఆమోదం విషయంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల పై ఒత్తిడి తేవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు, మహిళా బిల్లుకు ఆమోద ముద్ర వేసిన కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు కూడా ఆమోదం తెలుపుతుందనే విశ్వాసం తమకుందన్నారు.

## బీసీ,ఎస్సీ వర్గీకరణ అమలుతో

### కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం చిరస్థాయిగా నిలిచిపోతుంది

### విద్యావేత్త మాజీ ఎంపీటీసీ మాగి యాకోబు



కోదాడ ప్రతినిధి, (అనంతగిరి) మార్చి 19 శుభోదయం న్యూస్: బీసీ,ఎస్సీ వర్గీకరణలకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోపాటు మంత్రి మండలి,ఎమ్మెల్యేలకు విద్యావేత్త మాజీ ఎంపీటీసీ మాగి యాకోబు ఓ ప్రకటన ద్వారా ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. వర్గీకరణతో అందరికీ న్యాయం జరుగుతుందని,బీసీ, ఎస్సీలు అందరం కలిసుందామని పిలుపునిచ్చారు. ఎస్సీ బీసీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్ల పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వంతో నెరవేరడం అభినందనీయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి ఆత్మకు ఇక శాంతి చేకూరుతుందని అన్నారు. వర్గీకరణ పోరాటంలో అమరులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. రాజకీయాలకతీతంగా అసెంబ్లీలో వర్గీకరణల బిల్లులను ఆమోదించిన ప్రతి ఒక్కరికి బీసీ,ఎస్సీ కులాలు రుణపడి ఉంటాయని ఈ సందర్భంగా మాగి యాకోబు. చెప్పారు.

## ఆరు గ్యారంటీలు,420 హామీలతో ప్రజలను వంచనకు గురి చేసిన కాంగ్రెస్

### మాజీ ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి



కోదాడ ప్రతినిధి, మార్చి 19 శుభోదయం న్యూస్ : మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలు,420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో దగా పాలన నిర్వహిస్తున్నారని రక్షించాల్సిన ప్రభుత్వమే భక్షకులుగా మారిందని ఇక ఉపేక్షించేది లేదని ఈ దగా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభలో సమర భేరి మ్రోగించనున్న అధినేత కేసీఆర్ సభను విజయవంతం చేయడానికి మార్చి 20 న సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు జమ్మలమూడి నారాయణ రావు,మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మండల నాయకులు దొంగల లక్ష్మీ నారాయణ, జిల్లా బోసుబాబు, అన్నెం అంజి రెడ్డి, షేక్ రఫీ, కాకుమాను కోటిరెడ్డి, పాముల గోపీనాథ్, పెరుమాళ్ళ ప్రభాకర్,కిరణ్ చౌదరి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా ఆకారపు కొండలు నియామకం



అనంతగిరి, మార్చి 19 శుభోదయం న్యూస్: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడిగా ఆకారపు కొండలను ఎన్నికయ్యారు. రాష్ట్ర,జిల్లా నాయకులు కొండలకు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆకారపు కొండలు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తోపాటు రాష్ట్ర,జిల్లా నాయకులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో బీసీ,ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాల హక్కుల కోసం నిరంతరం మంద కృష్ణ మాదిగ పోరాడుతున్నారని ఆయన పోరాట ఫలితంగానే వితంతు,వృద్యాప్య,ఒంటరి మహిళ ల,దివ్యాంగుల పెన్షన్లు మరియు ఆరోగ్య శ్రీ పథకం అమలులో ఉన్నాయని అన్నారు.

## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి

### మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



కోదాడ ప్రతినిధి, మార్చి 19 శుభోదయం న్యూస్ : కోదాడ మండలం లక్ష్మీపురం గ్రామంలో బుధవారం కోదాడ వ్యవసాయం మార్కెట్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని కమిటి చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూచనలు సలహాలు సహకారం తో మార్కెట్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న మండల లో మండలానికి ఒక రోజు చొప్పున పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు పశువులకు పరీక్షలు చేయించి సంబంధిత డాక్టర్ ల తో చేయించి కావలసిన మందులు రైతులకు అందిస్తున్నామన్నారు రైతులు వ్యాపారస్తులు నేరుగా పశువుల సంతలోనే అమ్మకాలు కొనుగోలు వ్యాపారాలు చేసుకోవాలన్నారు అందరూ



సహకరిస్తేనే సంతకు పూర్వం వస్తుందని సంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్, మెంబెర్స్ మల్లు వెంకట్ రెడ్డి,రాపాలి శ్రీను, గ్రేడ్ వన్ రాహుల్ నాయకులు, సైదాబాబు, డాక్టర్ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ 42% ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు

### గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో







గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్) తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఎస్సీ వర్గీకరణ బిసి రిజర్వేషన్ 42% ఏకగ్రీవ తీర్మానం చేసి ఉభయ సభల్లో బిల్లును విజయవంతం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు సహచర మంత్రులు బట్టి విక్రమార్క గారికి ఉత్తంకుమార్ రెడ్డి గారికి శ్రీధర్ బాబు గారికి దామోదర్ రాజనర్సింహ గారికి పొన్నం ప్రభాకర్ గారికి సీతక్క గారికి మరియు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు శుభాకాంక్షలు ధన్యవాదములు తెలియజేస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించి అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరై మాట్లాడుతూ ఈరోజు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం తెలిపినందుకు రేవంత్ రెడ్డి గారికి చారిత్రాత్మక 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభిస్తుందని చెప్పారు తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 సెక్షన్ 9 ప్రకారం జాతీయ కమిషన్ సంప్రదించి సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి అందరికీ సమానమైన అవకాశాలు కల్పించినందుకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది అదేవిధంగా బీసీ రిజర్వేషన్ బిల్లు 42% పెంచి ప్రజల గుండెల్లో చెరగరాని ముద్ర వేసి రిజర్వేషన్ ప్రక్రియను వేగవంతం చేసి దేశంలోనే ఎవరూ చేయలేని సాహసపతమైన నిర్ణయాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకున్నారు చోడయాత్ర ద్వారా రాహుల్ గాంధీ గారు ఇచ్చిన ఆమె ప్రకారం కుల గణన చేపట్టి ప్రతిఘటన ఘనంగా చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఉభయసభల్లో విజయవంతం కావడానికి కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి శిరస్సు వంచి వందనాలు చేయడం జరుగుతుందని రానున్న స్థానిక సంస్థ లో విద్య ఉద్యోగాలలో ప్రవేటు రంగాలలో కూడా ఈ రిజర్వేషన్ ప్రక్రియ ఉంటుందని తెలియజేశారు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మరియు బిసి రిజర్వేషన్ బిల్లుకుసహకరించిన మంత్రుల అందరికీ పార్టీల అతీతంగా సహకరించిన నాయకులందరికీ 30 ఏళ్లుగా పోరాటం నిర్వహించిన మందకృష్ణ మాదిగ గారికి ఉద్యమ అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాల్వ లింగస్వామి, దిటీ బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, సుతారి లక్ష్మణ్ బాబు, సాంబమూర్తి ఉమా, చుక్కల శ్రీనివాస్, దంత శీను, కొమ్ము వేణు, కలవల సంజీవ్, గుణముక్కుల తిరుపతి, ధూళికట్ట సతీష్, గుంపుల తిరుపతి, హనుమ సత్యనారాయణ, మారంగుల రమేష్, ఆదేపు రవి, గుమ్మడి రవి, ఆడెపు దశరథం, సింహాచలం, కనుకుంట్ల అశోక్, అల్లి శంకర్, దొంతుల కిరణ్, గుండేటి శంకర్, బాబు మియా, నజుముద్దీన్, కన్నూరి శ్రీనివాసరెడ్డి, కౌటం సతీష్, చింతల రాజిరెడ్డి, లంబు సత్యనారాయణరెడ్డి, కీర్తి నాగరాజు, మోహిత్ సన్నీ, ఇంట్లో ఓదెలు, గాజుల కిరణ్, శోభ, శాంతి, సాయి, మాధవి, రజిత, లలిత, లీలావతి, కుంట సది, ఈదునూరి మల్లేష్, ఇదినూరి రవి ,పెగడపల్లి రమేష్, కొండ్ర కుమార్, గౌస్, డేవిడ్, సొల్లు రామస్వామి, వంశీ, శ్రీనివాస్, తో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మీసేవ ఆపరేటర్ల తరపున చంద్రబాబు, లోకేష్ , పవన్ కళ్యాణ్, ఫరూక్ చిత్రపటాలకి పాలాభిషేకం




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో మంత్రివర్యులు నారా లోకేశ్ మీసేవ వ్యవస్థ ద్వారా ప్రజలకు సర్వీసులు అందజేసే విధంగా మీసేవ సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించిన సందర్భంగా, నంద్యాల మీసేవ ఆపరేటర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , మంత్రివర్యులు నారా లోకేశ్ , మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు .. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ముందుగా మీసేవ ఆపరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మీసేవ ఆపరేటర్లకు ఉన్న సర్వీస్ లను తొలగించడం మీసేవ ఆపరేటర్లు నిరుద్యోగులుగా మిగిలిపోవడంతో .. నారా లోకేష్ కి యువగళం పాదయాత్రలో నంద్యాలలో మీసేవ ఆపరేటర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దానికి అప్పుడు నారా లోకేష్ అధికారం చేపట్టిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని అప్పుడు హామీ ఇవ్వడం జరిగిందని .. ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే మీసేవ ఆపరేటర్లు సేవలను పునరుద్దిస్తున్నట్లు నారా లోకేష్ తెలియజేయడం జరిగిందన్నారు . అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఫిరోజ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు ఎం.రామసుబ్బయ్య , జేవీఎస్ కృష్ణమోహన్ , మీసేవ భాష , చంద్రశేఖర్ , మనోహర్ , షబ్బీర్ , మీసేవ విజయ్ , జగన్మోహన్ రెడ్డి , మహమ్మద్ షఫీ , మహబూబ్ బాషా , మునాఫ్ , సుధాకర్ , భరత్ , 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , గోస్పాడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆధార్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి :

### మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్



శుభోదయం నూస్, పిడుగురాళ్ల టౌన్ రిపోర్ట్ – శీనివాసరావు: పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈనెల 19 నుంచి22 వరకు మరియు ఈనెల 24 నుంచి 28 వరకు మన పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలో గల గాంధీనగర్ సచివాలయం మరియు చెరువు కట్ట బజార్ సచివాలయాల్లో ఆధార్ క్యాంపు నిర్వహించబడుతుంది. కనుక ఈ అవకాశాన్ని పిడుగురాళ్ల పట్టణ పురపాలక సంఘ ప్రజలు వినియోగించుకోగలరు.

## అశోక్ లేలాండ్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసిన ఐటి శాఖ మంత్రి నారా లోకేష్



నూజివీడు ప్రతినిధి మార్చ్ 19 శుభోదయం న్యూస్: గన్నవరం నియోజవర్గం మల్లవల్లి గ్రామంలో అశోక్ లేలాండ్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసిన ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ముందుగా హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దర్శించుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వామీలను ప్రజలకు మేలు చేసే ప్రభుత్వము ఎన్డీఏ ప్రభుత్వం అని ఐడి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. తొలి విడత లో 600 మందికి. మళ్లీ విడత లో 1200 మందికి ఉద్యోగాలు మల్లవల్లి పారిశ్రామిక వాడలోని 75 ఎకరాల్లో విస్తరించి అశోక్ లేలాండ్ ప్లాంట్ ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హనుమాన్ జంక్షన్ లోని లోకేష్ రాకతో నాలుగు వైపులా రోడ్లు పసుపు మాయం అయినాయి. ఈ కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు. తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచ్లు. కార్యకర్తలు జనసేన నాయకులు. అభిమానులు .కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావెంటి శ్రీనివాసరావు. పిరికిడు గ్రామ తెలుగుదేశం పార్టీ మహిళా బేతాళ ప్రమీల రాణి. మాజీ మాజీ జడ్పిటిసి వేగిరెడ్డి పాపారావు. మాజీ సర్పంచ్ కొత్తూరు ఆంజనేయులు. ఆరేపల్లి సుబ్బారావు. గండేపూడినితీష్. అన్నే చైతన్య. గిరిబాబు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దెయ్యాల రాజేశ్వరరావు.

## శ్రీ ఆంజనేయ కోదండ రామ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): బుధవారం స్థానిక నంద్యాల పట్టణం నందు వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానం నందు గల హుండీ వి.గోపి, కార్యనిర్వహణాధికారి, సమూహ దేవస్థానములు, మూలసాగరం వారి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు నందు రూ.527386/- లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి. వేణునాథ రెడ్డి తెలిపారు. గతంలో కంటే ఈసారి 26520/- ఆదాయం తగ్గినట్లు ఈఓ తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి విఆర్ఓ మురళీ, మున్సిపల్ డిపార్ట్మెంట్ అకౌంట్ ఆఫీసర్ రమ్య, ఆలయ చైర్మన్ చెన్న వెంకటేశ్వర్లు, పూజారి జి. వి.సుబ్బయ్య, పూజారి శివ కుమార్ శర్మ, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు యాడికి శ్రీదేవి, మరియు మహిళా సంఘం సభ్యులు, ఆలయ సిబ్బంది ఆంజనేయులు, బాలుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్ ఏకగ్రీవ ఎన్నిక



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల అవినాష్ ను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు స్నేహశీలి మృదు స్వభావి అయినా కంచర్ల అవినాష్ గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండు పర్యాయములు పనిచేశారు, మరల బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా కంచర్ల వినేషను పలువురు ప్రముఖులు అవినాష్ మిత్రమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలోనే గిరిజనుల అభివృద్ధి : ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన గిరిజనులకు పౌష్టికాహార పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈరోజు సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలోనే చెంచులకు న్యాయం జరుగుతుందని, వైసీపీ హయాంలో 5 సంవత్సరాలుగా %ఋణా% ను గాలికి వదిలేశారని, ప్రతి గిరిజనులకు చంద్రబాబు గారి ప్రభుత్వంలో మేలు జరిగేలా చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే గిరిజన గూడెలలో మంత్రి గొట్టిపాటి



చొరవతో వెలుగులు నింపామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులకు ఎలక్ట్రిక్ టూల్ కిట్లు, గిరిజనులందరికి పౌష్టికాహార కిట్లు అందజేశారు. గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో వెంకట శివ ప్రసాద్ సురేష్ కుమార్ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారుల సమావేశం




పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): బంగారు బాల్యం పై ఎంపీడీవో బ్రహ్మయ్య అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశాల మేరకు బంగారు బాల్యం పై మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు మండల స్థాయి సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బాల కార్మిక వ్యవస్థ పై, బాల్య వివాహాలు పై, బాలల అక్రమ రవాణా పై , విద్యార్థులు డ్రాప్ అవుట్స్ లను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన,%శీ% నుండి 6 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది.ఈ సమావేశంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డాక్టర్ మురళి , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం, ఏపీఎం లక్ష్మీనారాయణ,రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, అంగన్వాడి కార్యకర్త తదితరులు హాజరైనారు.

## కనిగిరి ప్రాంతంలో టూరిజం డెవలప్ చేయాలని నూకసాని బాలాజీ ని కోరిన పామూరు టిడిపి శ్రేణులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత షేక్ చిన హాజీ మలన్ బుధవారం ఏపీ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ని జిల్లా టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు భైరవకోన, మోపాడు రిజర్వాయర్ లను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని, నిధులు మంజూరు చేయాలని కోరారు. నూకసాని బాలాజీ స్పందిస్తూ భైరవకోన అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో డిపిఆర్ పర్యాటక శాఖ కమిషనర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగినదని, అనుమతులు వచ్చిన వెంటనే కార్యాచరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని బైరెడ్డి తెలిపారు. అదేవిధంగా మోపాడు రిజర్వాయర్ పర్యాటక కేంద్రంగా , బోట్ షికార్, మరియు రిసార్ట్స్ కు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారని బైరెడ్డి తెలిపారు.

## ప్రజలకు తోడుగా, కార్యకర్తలకు అండగా ఉండండి శింగనమల వైయస్సార్సీపి నాయకులు భరోసా ఇచ్చిన వైఎస్ జగన్



శుభోదయం న్యూస్: తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఇవాళ బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన శింగనమల మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మరియు పలువురు నాయకులను మాజీ సీఎం వైయస్ జగన్ కు ఆలూరు సాంబశివరెడ్డి పరిచయం చేశారు. జగనన్నకు పుష్పగుచ్ఛం అందజేసిన శింగనమల మండల మండల కేంద్రానికి చెందిన పలువురు వైయస్సార్సీపి నాయకుడు ఈ సందర్భంగా తనను కలసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ. పార్టీ కోసం కష్టపడాలని.. ప్రజలకు తోడుగా, కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు.శింగనమల మండల కో-ఆప్షన్ సభ్యులు. అలీభాష , మాజీ యూత్ కన్వీనర్ జెల్లీ.శ్రీనివాసులు యాదవ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, జిల్లా యువజన విభాగ కార్యదర్శి కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి, మాజీ యూత్ కన్వీనర్ దుద్దుకుంట భాస్కర్ రెడ్డి, మాజీ డీలర్ లగ్గిశెట్టి రాజు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ ( చిట్టి ) మైనార్టీ నాయకులు బొంకు పక్రుద్దీన్, అబ్దుల్లా, ఆటో దాదు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ కు కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం



( శుభోదయం న్యూస్) ఒంగోలు :ప్రకాశం జిల్లాకు చెందిన సాహితీవేత్త కవి విమర్శకులు మార్కాపురం శ్రీ సాధన సాహితీ వేదిక కన్వీనర్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి కి 2025 ఉగాది సందర్భంగా కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు బుధవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ మాతృమూర్తి పేరిట రాష్ట్రస్థాయిలో సాహిత్య సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రతిభావంతులకు రెండు దశాబ్దాలకు పైగా ప్రతి సంవత్సరం అందిస్తున్న ఈ విశిష్ట పురస్కారానికి ఈ సంవత్సరానికి డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రబంధ పరమేశ్వరుడు ఎర్రన జీవించిన గుడ్లూరులో పుట్టిన డాక్టర్ మధుసూదన్ తెలుగు సంస్కృత సాహిత్యాలలో పట్టు సంపాదించి వందలాది విమర్శనావ్యాసాలు, కవితలు, అంతర్జాతీయ పరిశోధన సంచికలలో విశిష్ట వ్యాసాలు రచించారని, మార్కాపురంలో శ్రీ సాధన సాహిత్య వేదిక నెలకొల్పి అక్కడి నెలనెలా వెన్నెలను పునరుద్ధరించడం ద్వారా 60 పై చిలుకు సాహిత్య సదస్సులు నిర్వహించారని, విద్యారంగంలో 25 సంవత్సరాలు డిగ్రీ కళాశాల ప్రాచార్యులుగా తనదైన శైలిలో పని చేస్తూ వేలాది మందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారని, వారి విస్తృత సేవలకు గుర్తింపుగా ఈ విశ్వావసు నామ తెలుగు ఉగాది సందర్భంగా ఈ జీవిత సాఫల్య పురస్కారం అందిస్తున్నామని అవార్డు ఫౌండేషన్ కమిటీ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు తెలిపారు. ఒంగోలులోని కాపు కళ్యాణ మండపం నందు ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం జరుగనున్న శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు ప్రసాద్ బాబు వెల్లడించారు.

## ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ బాపట్ల జిల్లా ముఖ్య నాయకులకు శిక్షణ శిబిరం



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: ఏపీ పి టీ డీ బాపట్ల జిల్లా ముఖ్య నాయకులకు శిక్షణ శిబిరము బుధవారము కోనభవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాస రావు శిక్షణ తరగతులలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ నుండి ఏపీపీటీడీ గా మారిన తర్వాత ఆర్టీసీ రూల్స్ కి పిటిడి రూల్స్ కి ఉన్న తేడాను వివరించారు. అలాగే ప్రభుత్వంలో చేరిన దగ్గర నుండి ఉద్యోగులకు కోల్పోతున్న అవకాశములు, వైద్య సౌకర్యము, బస్సుల కొరత వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు





వాటి పరిష్కారాలు అర్థమయ్యేటట్టు వివరించారు. డిమాండ్స్ :01-01-2019 సర్కులర్ ను అమలు చేయాలి, ఆర్టీసీలో ఉన్నట్లు పరిమితి లేని వైద్య సౌకర్యం కల్పించాలి. కొత్త బస్సులు కొనుగోలు చేయాలి, పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలి, ఖాళీలు ఏర్పడిన పోస్టులకు ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలి, ప్రభుత్వ సిక్లకు జీతాలు చెల్లించాలి, మహిళలకు చైల్డ్ కేర్ లీవులు ఇవ్వాలి. శిక్షణ తరగతులలో శ్రీనివాసరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు, వి పూర్ణచంద్రరావు రాష్ట్ర కార్యదర్శి, కె లుక్సన్ దళ్లారి జోనల్ కార్యదర్శి, ఎ. రామ్మోహన్ రావు బాపట్ల జిల్లా అధ్యక్షులు, టి. శ్రీనివాసరావు కార్యదర్శి, జిల్లాలోని అద్దంకి, చీరాల, రేపల్లె డిపో, అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్ )శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం మెలవాయి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పరిస్థితిని హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ నాలుగు రోజుల క్రితం గమనించడంతో బుధవారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ,హిందూపురం నాగార్జున బహుజన చైతన్య వేదిక బృందంతో వెళ్లి ఆ పేద కుటుంబానికి ఒక బియ్యం ప్యాకెట్ అవసరమైన నిత్యవసర సరుకులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్, మెల్వాయి రవికుమార్, హిందూపురం చింటూ, పృధ్వి, పెనుగొండ రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మడకశిర ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ తో హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ భేటీ



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్): శ్రీసత్యసాయి జిల్లా మడకశిర ఆర్టీసీ డిపోలో డి ఎం గా విధులు నిర్వహిస్తున్న సుబ్బరామయ్యరెడ్డి తో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ బుధవారం భేటీ అయ్యారు. డిపో పరిధిలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లను, కండక్టర్లను సిబ్బందిని అనవసరంగా ఇబ్బంది పెట్టడమే కాకుండా సుదూర ప్రాంతాలకు డ్యూటీలో భాగంగా డ్రైవర్లుగా వెళ్తున్న డ్రైవర్లు విషయంలో దాదాపు 48గంటలు పని చేయించుకుని మూడు రోజులు మస్టర్ ఇవ్వాల్సి ఉంటే ఉద్దేశపూర్వకంగానే రెండు రోజులు మస్టర్ ఇచ్చి మడకశిర డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాడు అనే విషయముతెలుసుకొన్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ బహుజన చైతన్య వేదిక బృందంతో డిపో డిఎం ను కలిసి మడకశిర ఆర్టీసీ సిబ్బంది పట్ల అతను వ్యవహరిస్తున్న విధానాన్ని ఖండించి ఆర్టీసీ సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న విధానంమరియు శ్రమను దోచుకోవడం చట్టరీత్య నేరమని చూపిస్తూ ఆర్టీసీ నియమనిబంధనల ప్రకారం మస్టర్ ఇవ్వాలని తెలియజేశారు, అంతేకాకుండా ఆర్టీసీలో అద్దె బస్సులు నడుపుతున్న వారిని కూడా అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నాడని విషయాన్ని డిఎం కి గుర్తు చేస్తూ వారి టైమింగ్ ప్రకారం బస్సులు నడుపుకొని అవకాశాన్ని మీరే అగ్రిమెంట్ ద్వారా ఇచ్చి ఉంటారనే విషయాన్ని ఆయనకు తెలియజేయడం జరిగినది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రజల సౌకర్యార్థం బస్సులు నడపాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్,హిందూపురం నాగార్జున, మెలవాయి రవికుమార్, హిందూపురం చింటూ, పృధ్వి, రాజశేఖర్,బెంగుళూరు గణేష్ పైడేటి గంగాధరప్ప పైడేటి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కు చెందిన సిలివేరి గట్టయ్య (గణేష్)కు డాక్టరేట్

భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు క్యాతం వెంకటరమణ సమక్షంలో



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు క్యాతం వెంకటరమణ గారి సమక్షంలో సమక్షంలో బాల్యం నుండి స్వయంసేవగ్గా జాతీయ భావాల తో పనిచేస్తున్న గోదావరిఖని వాస్తవలు చిలివేరి ఘటేష్ గారికిఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కాలేజీ లోనీ డిపార్ట్ మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం లో పెద్దపల్లి జిల్లా, రామగుండం, జ్యోతినగ్ పట్టణానికి చెందిన సిలివేరి గట్టయ్య (గణేష్) అనే యువకుడు పి హెచ్ డి చేసి డాక్టరేట్ సాధించాడు. లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం అధిపతి , ప్రొఫెసర్ డా.జె.వివేకవర్ధన్ పర్యవేక్షణలో హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్ స్పెషల్ లైబ్రరీస్ ఇన్ తెలంగాణ. అనే అంశంపై విస్తృతమైన పరిశోధనలు పూర్తి చేసి సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన విశ్వవిద్యాలయం ఎగ్జామ్నేషన్ బ్రాంచ్అధికారులు ఈయనకు లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం లో పి హెచ్ డి పట్టా ప్రధానం చేసిన సందర్భంగా ఈరోజు స్థానిక మెడిపల్లి సెంటర్ లో ఘట్టేష్ గారికి ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిలివేరి ఘట్టేష్ చిన్నప్పటి నుండి ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్ గా జాతీయవాద ద్రుక్కోణంతో పనిచేశారని కొనియాడారు మిట్టపల్లి సతీష్, తోట కుమారస్వామి, దెబ్బేట కమల్, సిలివేరి అంజి, పల్లికొండ నర్సింగ్, గొర్రె రాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు బాలికల పై అసభ్యంగా ప్రవర్తించినటువంటి ఉపాధ్యాయుడు రంగారెడ్డిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. స్థానిక దరిశి చెంచయ్య భవనం నందు బుధవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ప్రవర్తించినటువంటి బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దైవంతో సమానం అయినటువంటి




గురువు స్థానంలో ఉండి నీచమైన పనికి పాల్పడిన కీచక ఉపాధ్యాయుడిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ పట్టణ మహిళా విద్యార్థి కో కన్వీనర్ భాగ్య మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించాలని నిన్న జరిగినటువంటి కీచక ఉపాధ్యాయుడి ఉదంతం చాలా బాధాకరమని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గూడూరు సురేష్, కో కన్వీనర్ తాహిద్, మండల కన్వీనర్ ఇఫ్రాజ్, పాల్గొనడం జరిగింది.

# సేవకు పురస్కారం



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్ సిటీ లో శిల్పా కళావేదిక నందు జరిగిన కార్యక్రమంలో ప్రజలకు సేవ చేసినందుకు మరియు సంస్థకు సేవ చేసినందుకు ప్రపంచ ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతులుమీదగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్,ఎస్ ఈ ఐ ఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి కరాటే మాస్టర్ రాజేష్ ఖన్నా లు గౌరవంగా స్పదన సేవా పురస్కార్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ సమాజంలో ప్రజల కోసం సేవా చేసే వారు రియల్ హీరోస్ అని అన్నారు. సమాజంలో సేవ చేసే ప్రతి ఒక్కరిని గౌరవించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గాను పుష్కరం దక్కిందన్నారు.ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో ఉండాలని కోరారు.అవార్డు గ్రహీతలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.

# త్వరలో రిలయన్స్ బయోగ్యాస్ ప్రారంభం



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): పీసీ పల్లి మండలంలో ప్రారంభించనున్న బయో గ్యాస్ ప్రాజెక్టు..ఈ ప్రాజెక్ట్ గురుంచి ఎనర్జీ మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్ గారితో కలసి రిలయన్స్ సంస్థ ప్రతినిధులుతో చర్చించిన ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి.పీసీ పల్లి మండలంలో ప్రారంభమవటం ద్వారా స్థానిక రైతులు, ప్రజలు, వ్యవసాయ కార్యకలాపాలతో పాటు ఉద్యోగావకాశాల లబ్ది ఉంటుంది.ఈ ప్రాజెక్ట్ వలన అనేక ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయి.ప్రాజెక్టు ప్రారంభం సంబంధించిన అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి అయ్యాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు త్వరలోనే పీసీ పల్లి మండలంలో ఈ ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని, దీని ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య, (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :19.03.2025 న దోర్నాల మండలం లోని చింతల, మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగు లో ఉన్న మామిడి పంట ను సందర్శించి




రైతులకు సస్య రక్షణ చెర్యలు గురించి వివరించడం జరిగింది.అలాగే వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా వేసవిలో, పంట పొలాలు అయిపోయిన రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరణ చేసి మట్టి పరీక్ష లు ఉచితంగా చేపించి మట్టి పరీక్ష కార్డు లను కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. కార్డుల ఆధారంగా ఎరువులు యాజమాన్యం చేపట్టి నాట్లయితే పెట్టు బడి తగ్గించు కోవచ్చు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వ్యవసాయ యంత్రికరణ,ఈ పంట నమోదు, ల గురించి రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మరియు చింతల గ్రామం మర్రిపాలెం గ్రామం రైతులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ నందు పదోన్నతులు త్వరితగతిన ఇవ్వాలి



**దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం వైద్య ఆరోగ్యశాఖ నందు పదోన్నతులు త్వరితగతిన ఇవ్వాలని జూన్ 3 నందు ఖాళీగా ఉన్న ఎంట మాలాజిస్ట్ పదోన్నతులు ఇవ్వాలని. పదోన్నతులకు 2 జీవో నెంబర్ 175 ప్రభుత్వం ఇచ్చి ఉన్నది. అర్హత కలిగిన వారు జోన్ 3 నందు ఏ ఎ%శీ% ఓ నుండి ఎంట మాలాజిస్ట్ పోస్టు 3 కు పైగా ఖాళీలు ఉన్నప్పటికీ ఇంతవరకు పదోన్నతులు ఇవ్వలేదు అని రాష్ట్ర ఎన్ జి %శీ% అధ్యక్షులు శివారెడ్డికి ఏ విద్యాసాగర్ కు వినతి పత్రం అందజేశామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ వెల్ఫే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుల ఇజ్రాయేల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీ ఐ కాస డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఎన్ జి ఓ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. గుంటూరు ఎన్ జి ఓ నాయకులు రాజు నాయక్ నెల్లూరు ఏఎ%శీ%ఓ నాగార్జున చిలకలూరిపేట ఎన్ జీవో నాయకులు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పద్మావతి ని పదోన్నతుల విషయములో న్యాయం చేయాలని తెలియజేశారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టి హెల్త్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్, అధ్యక్షులు కందుల ఇజ్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.**

# వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి..

**వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు..!**

పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది.

### వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి.. వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు..!

పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### మొటిమల సమస్యకు..

ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపు దనం తగ్గుతుంది. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.

### గాయాలు, పుండ్లకు..

వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### శిరోజాల ఆరోగ్యానికి..

శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది.

### దంతాలు, చిగుళ్లకు..

వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోముకుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రోజూ పరగడుపునే అల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలా..?



భారతీయులు ఎంతో కాలం నుంచి అల్లంను తమ రోజువారి ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. అల్లాన్ని ఎక్కువగా మసాలా వంటకాలను చేసేందుకు ఉపయోగిస్తారు. అలాగే అల్లం టీ పెట్టుకుని కూడా తాగుతుంటారు. రోజూ పరగడుపునే అల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలా..?భారతీయులు ఎంతో కాలం నుంచి అల్లంను తమ రోజువారి ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. అల్లాన్ని ఎక్కువగా మసాలా వంటకాలను చేసేందుకు ఉపయోగిస్తారు. అలాగే అల్లం టీ పెట్టుకుని కూడా తాగుతుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. అల్లాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగుతుండాలి. చాలా మంది ఉదయం కాఫీ, టీలను సేవిస్తుంటారు. వాటికి బదులుగా అల్లం నీళ్లను తాగాలి. ఇలా అల్లం నీళ్లను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను తగ్గించడంలో, శరీరాన్ని రక్షించడంలో అల్లం నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ఈ క్రమంలోనే రోజూ ఉదయం అల్లం నీళ్లను తాగుతుంటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### గుండె పోటు రాదు..

అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. అల్లం నీళ్లను రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ సైతం తగ్గుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట తగ్గుతుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అయి కణాలు రక్షించబడతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

### సీజనల్ వ్యాధులు..

అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా అల్లం నీళ్లను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి అల్లం ఘాటు పడదు. దీన్ని తాగలేరు. అలాంటి వారు అల్లం నీటిలో తేనె కలిపి తాగవచ్చు. ఇలా రోజూ అల్లం నీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# భూమికి చేరిన సునీతా, విల్మోర్




న్యూయార్క్: భూమి మీదకు సునీతా విలియమ్స్, విల్మోర్ సురక్షితంగా అడుగుపెట్టారు. బుధవారం తెల్లవారుజామున ఉదయం 3.27 గంటలకు క్రూ డ్రాగన్ వ్యోమనౌక ఫ్లోరిడాలోని సముద్ర తీరంలో దిగింది. సునీతా విలియమ్స్ 9 నెలల తర్వాత అంతరిక్షం నుంచి భూమ్మీద చేరుకున్నారు. క్రూ డ్రాగన్ వ్యామనౌక ల్యాండింగ్ సక్సెస్ తో నాసా శాస్త్రవేత్తల సంబరాలు చేసుకున్నారు. సునీతా, విల్మోర్ లతో పాటు నాసాకు చెందిన కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలగ్జెండర్ గుర్బునోవ్ అంతరిక్షం నుంచి భూమి మీదకు చేరుకున్నారు. 2024 జూన్ 5న స్టార్ లైనర్ వ్యోమనౌకలో సునీత, విల్మోర్ అంతరిక్షానికి వెళ్లారు. ఆ సమయంలో వారం రోజుల్లో తిరిగి రావాల్సి ఉన్న సాంకేతిక సమస్యతో గతంలో వ్యోమనౌక స్టార్ లైనర్ ఖాళీగా తిరిగొచ్చింది. సునీత, బుచ్ విల్మోర్ 288 రోజులు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. సునీత మూడో అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. 2006, 2012లోనూ అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన ఘనత ఆమెకే దక్కుతుంది. వ్యోమగాములు సురక్షితంగా, ఆరోగ్యంగా ఉన్నారని నాసా ప్రకటించింది. ప్రశాంత వాతావరణం వల్ల డ్రాగన్ క్యాప్సుల్స్, ల్యాండింగ్ ఇబ్బంది కాలేదని వివరించింది. ల్యాండింగ్ సమయంలో భద్రతాపరంగా అమెరికా కోస్ట్ గార్డ్ అన్ని చర్యలు తీసుకుందని, అన్ డాకింగ్ నుంచి సాఫ్ట్ ల్యాండింగ్ వరకు అన్నీ అనుకున్నట్లు జరిగాయని సంతోషం వ్యక్తం చేసింది. స్పెస్ ఎక్స్ సంస్థ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యతో శక్తిని చాటిందని కొనియాడింది. భవిష్యత్ అంతరిక్ష ప్రయోగాలు, ప్రైవేట్ భాగస్వామ్యాలకు ఇదో సరికొత్త పద్ధతి నాంది పలికిందని మెచ్చుకుంది. క్యూ-9 వ్యోమగాములు 150కి పైగా ప్రయోగాలు నిర్వహించారని, క్యాన్సర్లకు పరిష్కారాలు చూపే మార్గాలపైనా పరిశోధనలు చేశారని పేర్కొంది. వ్యోమగాముల కృషి, పరిశోధనలు భవిష్యత్ కు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించింది.

# నాటి సెల్ఫీని షేర్ చేసిన ఆనంద్ మహీంద్రా



న్యూఢిల్లీ: వ్యోమగామి సునీతా విలియమ్స్ సుదీర్ఘ నిరీక్షణ అనంతరం అంతరిక్షం నుంచి భూమికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సునీతా విలియమ్స్‌ను స్వాగతిస్తూ, గతంలో తాను సునీతా విలియమ్స్‌తో దిగిన సెల్ఫీని సోషల్ మీడియాలో షేర్ చేశారు. తోటి వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో పాటు ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కు వెళ్లిన విలియమ్స్ స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో తలెత్తిన సాంకేతిక లోపాల కారణంగా తొమ్మిది నెలల పాటు జీరో గురుత్వాకర్షణ స్థితిలో ఉండవలసి వచ్చింది. ఇప్పుడు క్రూ-9 మిషన్ సాయంతో విలియమ్స్, విల్మోర్‌లు అట్లాంటిక్ మహాసముద్రంలో సురక్షితంగా దిగడం ద్వారా తమ అంతరిక్ష ప్రయాణాన్ని ముగించారు.ఈ సందర్భంగా మహీంద్రా ఒక పోస్ట్‌లో సునీతా విలియమ్స్ ధైర్యానికి ప్రశంసలు కురిపిస్తూ.. 'రెండేళ్ల క్రితం స్పేస్ ఎక్స్ రెస్క్యూ మిషన్ ప్రారంభించినప్పుడు వాషింగ్టన్‌లో @Astro_Suniని కలుసుకున్నాను. కొన్ని గంటల క్రితం ఆమెతో పాటు ఆమె సహచరులు భూమిపైకి విజయవంతంగా తిరిగి వచ్చిన దృశ్యాన్ని చూడటంతో చాలా ఉపశమనం కలిగించింది. స్వాగతం.. సునీత' అని రాశారు. ఆనంద్ మహీంద్రా 2023 జూలైలో వాషింగ్టన్‌లో సునీతతో తీసుకున్న సెల్ఫీని షేర్ చేశారు. ఈ ఫొటోలో ముఖేష్ అంబానీ, వృందా కపూర్, సునీతా విలియమ్స్‌తోపాటు ఆనంద్ మహీంద్రా ఉన్నారు.

# భారత్‌ను విమర్శించి తప్పుచేశా



తిరువనంతపురం: కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి ఆసక్తికర కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ సరైన నిర్ణయం తీసుకుందని కితాబు ఇచ్చారు. ఇదే సమయంలో భారత్ స్టాండ్‌ను తప్పుగా తీసుకుని విమర్శించినట్టు చెప్పుకొచ్చారు. దీంతో, తప్పులో కాలేసి ఇప్పుడు తన ముఖంపై గుడ్డుతో కొట్టించుకున్నంత పనిచేసినట్టు ఆసక్తికర కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..'రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన సమయంలో భారత్ వైఖరిని విమర్శించి నేను ఒక మూరు?డిలా మిగిలిపోయాను. కానీ, భారత ప్రధాని రెండు వారాల వ్యవధిలో ఆ రెండు దేశాల అధినేతలను ఆలింగనం చేసుకొని వారి ఆమోదం పొందారు. చాలా తక్కువ దేశాలకు సాధ్యమయ్యే శాశ్వత శాంతి తీసుకొచ్చే స్థితిలో ప్రస్తుతం భారత్ ఉంది. యూరప్ వ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం చేసుకోకపోవడం వల్ల భారత్ ఎన్నో ప్రయోజనాలు పొందుతోందని అన్నారు. ఇదే సమయంలో 2003లో భారత్.. ఇరాక్‌కు దళాలను పంపాలని అభ్యర్థించినప్పుడు ప్రతిఘటన ఎదురైంది. అమెరికా దాడి తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ భారత శాంతి పరిరక్షక దళాలు ఇరాక్‌కు వెళ్లవని పేర్కొంటూ పార్లమెంటు సమావేశమై ఒక తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు. కానీ, ఉక్రెయిన్ విషయంలో అలా జరగడం నాకు కనిపించలేదన్నారు. శాంతి కోసమే భారత్ కచ్చితమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఇక, ప్రస్తుతానికి తాను ప్రతిపక్షంలో ఉన్నట్టు చెప్పుకొచ్చారు. ఇంతకన్నా ఎక్కువ మాట్లాడలేను అంటూ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. శశిథరూర్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనవాలా స్పందించారు. తాజాగా పూనావాలా మాట్లాడుతూ.. రష్యా-ఉక్రెయిన్‌పై కాంగ్రెస్ స్వంత వైఖరి తప్పు అని, భారత ప్రభుత్వం చేసిన పనులు పూర్తిగా సరైనవని శశిథరూర్ అంగీకరించారు. ఈరోజు మనం రష్యా, పుతిన్, ఉక్రెయిన్ జెలెన్ స్కీ, అమెరికాతో మంచి సంబంధాలను కలిగి ఉన్నాం. ఇప్పటికైన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ.. వాస్తవం తెలుసుకోవాలి. భారత విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరించకుండా ఉంటే మంచిది అంటూ కామెంట్స్ చేశారు.

# పోసాని బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



గుంటూరు: ప్రముఖ రచయిత,నటుడు పోసాని కృష్ణ మురళి బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈనెల 21కి వాయిదా వేసింది. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు గుంటూరు సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోసాని బెయిల్ పిటిషన్‌పై రెండ్రోజుల క్రితం విచారణ జరగగా .. న్యాయస్థానం ఇవ్వాల్టికి వాయిదా వేసింది. ఈరోజు పోసాని బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. వాదనలు పూర్తి అయిన తర్వాత తీర్పును న్యాయస్థానం ఈనెల 21కి వాయిదా వేసింది.

# పరీక్షలకే పరీక్ష



ఏడాది కాలంగా విద్యార్థి నేర్చుకున్న జ్ఞానానికి గంట, మూడు గంటల్లో పరీక్షించడం సబబా? ఇది నిజంగా విద్యార్థి ఏడాది కాలంగా నేర్చుకున్న అభ్యసనానుభవాలను అంచనా వేయగలుగుతుందా? విద్యార్థి పరిపూర్ణ మూర్తిమత్వంను ఈ పరీక్షలు ఎంత వరకు కొలమానం? ఏళ్ళుగా వస్తున్న మన పరీక్షా విధానం పైన పలు రకాల సందేహాలు మన విద్యారంగం మేధావులు, నిపుణులు వ్యక్తం చేస్తూ వచ్చారు. బ్రిటీష్ వలసవాదం నుండి వచ్చిన ఈ పరీక్షా విధానం మెకాలేకి నకలని, అశాస్త్రీయమైనదని, సమూలంగా ఈ విధానం మారాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయని పరీక్ష విధానం కావాలని కోరుకున్నాం. అందులో భాగంగానే మన పరీక్షా విధానం లోని లోపభూయిష్టతను సరిదిద్ది పరీక్షా సంస్కరణలను తెచ్చుకున్నాం! విద్యాహక్కు చట్టం -2009 కొంతలో కొంతైనా మన అనుమానాలు నివృత్తి పరచగలిగింది. సరికొత్త పరీక్షా సంస్కరణకు అవకాశం కల్పించింది. విద్యాహక్కు చట్టం- 2009, సెక్షన్ 29 (1) హెచ్ ప్రకారం విద్యార్థి ఏడాది కాలంగా పొందిన అభ్యసనానుభవాలు, జ్ఞానసామర్థ్యాలు, ఒత్తిడి లేకుండా పరీక్షించే పరీక్ష విధానం నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) మన నూతన ప్రక్రియ! ఈ పరీక్షా విధానం మౌలిక మార్పులు ఏమంటే నేర్చుకున్న దంతా గంట, మూడు గంటల్లో జవాబులు రూపంలో కక్కేసే కంటే! విద్యార్థి అభ్యసన అనుభవాలతోపాటు, విద్యార్థి విద్యా సామర్థ్య అంచనా పరికరం పరీక్ష కూడా నిరంతర సమగ్ర ప్రక్రియగా ఉండాలి. అది ఏ పాఠశాలలో, ఏ విషయంలో నేర్చుకుంటున్నామో! ఆ ఉపాధ్యాయులు, ఆ అధ్యాపకులే ఎప్పటికప్పుడు నిరంతరం విద్యార్థిని అంచనా వేసుకుంటూ విద్యార్థికి పరీక్షనుండి గమనించిన అంశాలు నిరంతరం సమీక్షించి, సరిచేయడానికి సాధనంగా ఉండాలి. ఆసాధనమే నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) విధానం అని విద్యాహక్కు చట్టం స్పష్టం చేసింది. దీని ప్రకారం నిర్మాణాత్మక మూల్యాంకనం (ఎఫ్ఎ), ఇది నాలుగు దశలుగా సబ్జెక్టును విభజించి, ఆ సబ్జెక్ట్‌లో రాత సామర్థ్యం, పఠనసామర్థ్యం, ప్రాజెక్టు వర్క్ (పని అనుభవం), స్లిప్ టెస్టు (జ్ఞాన అనుభవం) వీటన్నింటినీ తరగతి సబ్జెక్టు ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో నిర్వహించబడి ఒక్కో అంశానికి 5 మార్కులు చొప్పున సగటున 20 మార్కుల ఏడాదిలో ఇవ్వబడతాయి. ఈ నిర్మాణాత్మక పరీక్ష అనేది తరగతి సబ్జెక్టు ఉపాధ్యాయుల వ్యక్తిగత బోధన సరిదిద్దడానికి, ఉపాధ్యాయులు తమ బోధనానుభవాలు సమీక్షకు, విద్యార్థి తాను వెనకబడిన విషయం తనకు తాను తెలుసుకోవడానికి తోడ్పడుతుంది. ఒక విధంగా ఇవి మనం ఎంతోకాలంగా కోరుకున్న మార్పులే! ఇకపోతే సిసిఇలో రెండవ అంశం ఏమంటే సబ్జెక్టు రెండు భాగాలుగా విభజించి ఒక్కో సెమిస్టర్‌కు 40 మార్కుల చొప్పున రెండు సెమిస్టర్‌లు కలిపి 80 మార్కులకు విద్యనేర్పిన పాఠశాలలోనే సంగ్రాహనాత్మక మూల్యాంకనం జరుగుతుంది. ఈ సంగ్రాహ నాత్మక మూల్యాంకనంలో విద్యార్థి పొందిన జ్ఞానంతో పాటు, ఆయా సబ్జక్టులలోని ఆరు అభ్యసన సామర్థ్యాలు పరీక్షించబడతాయి. అంటే విద్యార్థి ఆ వయసులో పొందాల్సిన విద్యా సామర్థ్యాలు ఎంతో కొంత నిజాయితీగా అంచనా వేయగలిగిన విధానం. ఈ మొత్తం విద్యార్థి పొందిన 100 మార్కుల నుండి 3 నుండి 10 వరకు గ్రేడులను ఆయా విద్యార్థులకు పొందిన మార్కులను బట్టి ఇస్తారు. ఈ గ్రేడులే విద్యార్థి సమగ్ర మూల్యాంకనం అంచనాగా భావించి బోధనా లక్ష్యాలు విద్యార్థికి అందేలా ముఖ్యంగా సబ్జక్టు ఉపయోగపడే అంశంపైనే ఈ పరీక్షలు! విద్యార్థి, ఉపాధ్యాయులు చేతిలో నిరంతర సమగ్ర సాధనం అయిన ఈ నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానం వచ్చి15 ఏళు ్ళగడిచినా నేటికీ దాన్ని సంపూర్ణంగా అమలు జరిపే ధైర్యం పాలక వర్గాలకు లేదు. ఇటు అర్థం చేసుకొని అనుసరించే స్థితికొందరు ఉపాధ్యాయులు, విద్యార్థులలో లోపించింది. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యా వ్యవస్థ ఒత్తిడి తట్టుకోలేక, మానెటరింగ్ వ్యవస్థ సరిదిద్దుకోలేక, ఇప్పటికే సంగ్రహనాత్మక మూల్యాంకనం వార్షిక పరీక్షగా, పాత వాసనలతో నిర్వహిస్తున్న 80 మార్కులకు గాను, నిర్మాణాత్మక మూల్యాంకనం 20 మార్కులు కలిపి పాత పద్ధతిలో 100మార్కులకు ఎస్ఎస్‌సి పరీక్ష నిర్వహించపూనుకుంది. ఇది ఈ ఏడే అమలు పరచాలని అధికారులు ప్రయత్నించారు కూడా? కానీ, కొన్ని సాంకేతిక సమస్యల వలన మరుసటి ఏడాదికి వాయిదా వేసుకున్నారు. అంతేకాకుండా మరో పరీక్ష మార్పుకు సైతం ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు సరైన గ్రేడ్ రాని పక్షంలో మే నెలలోపు మరో ఇన్‌స్టంట్ పరీక్ష నిర్వహించి ఒకేసారి ఫలితాలు ప్రకటిస్తామని ప్రకటించారు. అంటే పాత సప్లిమెంటరీ పరీక్షలు తిరిగి పునరుద్ధరణ అన్న మాట! అంటే ప్రైవేటు విద్యా వ్యవస్థ కోరికలు తూచా తప్పకుండా అమలు జరపడానికి అధికారులు, పాలకులు సంసిద్ధం అయ్యారనే విషయం సుస్పష్టం అవుతుంది. అభ్యసనానుభవాలు, పాఠ్యాంశాలు అధ్యయనంలో అంతర్లీనంగా, అంతర్భాగంగా జరగాల్సిన నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) ప్రక్రియ మన పరీక్ష విధానంలో ఒత్తిడి లేని సులభతరం అయిన విధానాలకు సూచికనై ఉండగా, దాన్ని బలోపేతం చేయకపోగా ఎటు తిరిగీ మన పాత మూల్యాంకనం విధానం వైపు మన విద్యాధికారుల ఆలోచనలు కొనసాగడంలో అంతర్యం ఏమిటో ఒకపట్టాన అర్థం కాదు? మనం చట్టంగా తెచ్చుకున్న సులభం, సరళతరం అయిన పరీక్ష సంస్కరణ ఒత్తిడి లేని నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రక్రియకు బదులు దొడ్డిదారిన తెస్తున్న పాత మూల్యాంకనం విధానం ఏ రూపంలో తెచ్చినా అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. మనం దీర్ఘకాలిక పోరాటంతో విద్యాహక్కు చట్టంగా తెచ్చుకున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రక్రియ సంపూర్ణంగా అమలు చేయాలనే డిమాండ్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు ముందుకు పోవాల్సి ఉంది. ఒత్తిడి, విద్యార్థుల ఆత్మహత్యలు లేని సంపూర్ణ పరీక్షా సంస్కరణ అమలు దిశగా అడుగులు వేద్దాం. మన పాఠశాల పరీక్షా వ్యవస్థలో సరైన మార్పులను మాత్రమే స్వాగతిద్దాం.

# ఇజ్రాయెల్ యుద్ధోన్మాదం



ముందు వెనకలు ఆలోచించకుండా, తన దుందుడుకు విధానాలతో పదవి చేపట్టిన రెండు నెలల్లోనే వీలైనంత అప్రదిష్ఠ మూటగట్టుకున్న అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్, తాజాగా అన్నంత పనీ చేశారు. హమాస్ చెరలో మిగిలి ఉన్న బందీలను విడుదల చేయకపోతే గాజాను సర్వనాశనం చేస్తానన్న పెద్దమనిషి, ఇజ్రాయెల్‌కు పచ్చజెండా ఊపడం, ఆ వెనువెంటనే గాజాపై బాంబుల దాడి మొదలు కావడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఈ భీకరదాడుల్లో 400 మందికి పైగా కన్నుమూయగా, వీరిలో చిన్నారులే అధిక సంఖ్యలో ఉన్నట్లు, మరో వెయ్యి మందికిపైగా గాయపడినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్లు ఇజ్రాయెల్ చెబుతున్నా, సాధారణ ప్రజలే భారీ సంఖ్యలో బలైనట్లుగా తెలుస్తోంది. జనావాసాలు, శరణార్థి శిబిరాలు, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పాఠశాలలపై ఇజ్రాయెల్ విమానాలు బాంబులతో విరుచుకుపడినట్లు విదేశీ వార్తా సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు. పైపెచ్చు ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూ తమతో సంప్రదించిన పిమ్మటే దాడులకు ఉపక్రమించారని వైట్ హౌస్ వర్గాలు ప్రకటించడం సిగ్గుచేటు. అమెరికాను భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదన్న శ్వేతసౌధం పెద్దలకు ప్రజాస్వామిక విధానాలపై ఏమాత్రం నమ్మకం లేనట్లుగా తాజా సంఘటనను బట్టి విశదమవుతోంది. హమాస్, ఇజ్రాయెల్ మధ్య జనవరి 19న కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. ఆరు వారాలపాటు సాగే ఒప్పందం మొదటి దశలో భాగంగా హమాస్ తన చెరలో ఉన్న బందీల్లో 33 మందిని విడచిపెడితే, తమ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా ఖైదీల్లో రెండువేల మందిని ఇజ్రాయెల్ విముక్తుల్ని చేయాలి. మొదటి దశ ముగిసి రెండో దశ అమలుకోసం చర్చలు మొదలు కావలసిన తరుణంలో కథ అడ్డం తిరిగింది. ఒప్పందం కొనసాగించాలంటే హమాస్ చెరలో ఉన్న బందీలలో సగంమందిని విడచిపెట్టాలని, రంజాన్ నేపథ్యంలో తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకూ కొనసాగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవెన్ విట్కాఫ్ అనూహ్యంగా కొత్త ప్రతిపాదనలు తెరపైకి తీసుకురావడంతో చర్చలకు ప్రతిష్టంభన ఏర్పడింది. కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరాక, అది అమలు జరుగుతున్న తరుణంలో ఇలా కొత్తగా షరతులు విధించడమేమిటని ప్రశ్నించే ధైర్యం ఒప్పందానికి మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఈజిప్టు, ఖతార్ దేశాల ప్రతినిధులకు లేకపోయింది. అమెరికా ప్రతిపాదించిన అడ్డగోలు షరతులకు హమాస్ ససేమిరా అనడంతో ఇజ్రాయెల్ మరోసారి తన క్రూర స్వభావాన్ని బయటపెట్టుకుంది. యుద్ధం కారణంగా కకావికలమై, ప్రాణభయంతో చెట్టుకొకరు, పుట్టకొకరు చందంగా వెళ్లిపోయిన గాజావాసులు తిరిగి స్వస్థలాలకు చేరుకుంటున్న తరుణంలో వారికి బయటనుంచి వస్తున్న సహాయం అందకుండా అడ్డుకట్ట వేసింది. రంజాన్ మాసంలో కూలిన భవంతుల తాలూకు శిథిలాల మధ్యే రోడ్డుపై గాజావాసులు ఇఫ్తార్ విందును ఆరగిస్తున్న దృశ్యాలు ఎంతటి పాషాణ హృదయాలనైనా కరగిస్తాయి. కానీ, అధికారం నిలుపుకునేందుకు యుద్ధాన్ని ఆయుధంగా చేసుకున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు, ఇజ్రాయెల్‌కు ఆయుధ సంపత్తిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న అగ్రరాజ్యానికీ మాత్రం ఇవేవీ పట్టడం లేదు. మొండివాడు రాజుకంటే బలవంతుడనేది సామెత. రాజే మొండివాడైతే ఇక చెప్పేదేముంది? డొనాల్డ్ ట్రంప్ విషయంలో ఇప్పుడు జరుగుతున్నది అదే. ఆయనకు ఎవరి సలహాలూ అక్కర్లేదు, ఎవరి మాటనూ పట్టించుకోరు. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లనే రీతిలో మొండిగా వ్యవహరిస్తూ, ఇతర దేశాలతో కోరి శత్రుత్వాన్ని కొనితెచ్చుకుంటున్నారు. సుంకాల పేరిట మెక్సికో, కొలంబియా, ఇండియాలను బెదిరించి లొంగదీసుకునేందుకు ఒకవైపు కుటిల యత్నాలు సాగిస్తున్నారు. మరోవైపు, పనామా కాలువను వశం చేసుకుంటాం, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటాం, గాజావాసులను ఆఫ్రికా దేశాలకు పంపి, గాజాను భూతలస్వర్గంగా మారుస్తామంటూ అర్థపర్థంలేని వ్యాఖ్యలు చేస్తూ, ప్రపంచ దేశాలలో ఇప్పటికే వీలైనంత చెడ్డపేరు మూటగట్టుకున్న ట్రంప్ మహాశయుడు గాజా విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తారని భావించడం అత్యాశే అవుతుంది. కాల్పుల విరమణ ఒప్పందం కారణంగా దొరికిన సమయాన్ని హమాస్ ఆయుధ సమీకరణకు ఉపయోగించుకుంటోందని తెలియడం తో దాడులు ప్రారంభించామని ఇజ్రాయెల్ చెబుతున్నా, కాల్పుల విరమణకు సంబంధించి తాజా షరతులకు అంగీకరించేలా హమాస్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి పన్నిన వ్యూహంలో భాగమే తాజా దాడులని అర్థమవుతోంది. కానీ, తమ వ్యూహానికి అమాయక ప్రజలు, ముక్కుపచ్చలారని చిన్నారులు బలవుతున్నారనే ఇంగిత జ్ఞానం వారికి కొరవడటమే అత్యంత బాధాకరమైన విషయం.

# కాల్పుల విరమణకు తూట్లు గాజాపై భీకర దాడులు

## 413 మందికి పైగా మృతి
## హమాస్ చీఫ్, అగ్ర నేతలు హతం
## ఇక సమరమే-నెతన్యాహు
## బందీలకిది మరణశాసనం: హమాస్

దెయిర్ అల్ బలా: పశ్చిమాసియాలో శాంతి యత్నాలు బూడిదలో పోసిన పన్నీరే అయ్యాయి. గాజాలో ప్రశాంతత రెండు నెలల ముచ్చటగానే ముగిసింది. రంజాన్ మాసం ముగిసేదాకా సంయమనం పాటిస్తామన్న హామీని ఇజ్రాయెల్ తుంగలో తొక్కింది. కాల్పుల విరమణ ఒప్పందంలో ఇజ్రాయెల్ కోరిన మార్పులకు హమాస్ నిరాకరించడంతో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కన్నెర్రజేశారు. ఆయన ఆదేశాలతో ఇజ్రాయెల్ సైన్యం గాజాపై మంగళవారం తెల్లవారుజామునే భారీ స్థాయిలో దాడులకు దిగింది. ఎడతెరిపి లేని బాంబుల వర్షంతో హమాస్ అగ్ర నాయకత్వాన్ని దాదాపుగా తుడిచిపెట్టేసింది. గాజాలో హమాస్ ప్రభుత్వ సారథి ఇస్మాయిల్ అల్ దాలిస్‌తో పాటు అంతర్గత శాఖ సారథి మహమూద్ అబూ వట్ఫా, అంతర్గత భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్ బహజాత్ అబూ సుల్తాన్ తదితర అగ్ర నేతలు దాడుల్లో మృతి చెందారు. దీన్ని హమాస్ కూడా ధ్రువీకరించింది. దాడులకు కనీసం 413 మందికి పైగా బలయ్యారని, 600 మందికి పైగా గాయపడ్డారని ప్రకటించింది. వారిలో చాలామంది బాలలేనని ఆవేదన వెలిబుచ్చింది. తమ ప్రతిస్పందన తీవ్రస్థాయిలో ఉంటుందని, ఇంతకింతా ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. తమవద్ద బందీలుగా ఉన్న 25 మందికి పైగా ఇజ్రాయెలీలకు తాజా దాడులు మరణశాసనమేనంటూ హమాస్ ప్రతినిధి ఇజ్జత్ అల్ రిషెక్ మండిపడ్డారు. ప్రమాదంలో పడ్డ తన సర్కారును కాపాడుకోవడానికి శాంతియత్నాలకు నెతన్యాహు ఉద్దేశపూర్వకంగానే తూట్లు పొడిచారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ప్రధాని ఘాటుగా స్పందించారు. తమ బందీలను సైనిక చర్య ద్వారానే విడిపించుకుంటామని ప్రకటించారు. హమాస్‌పై ఇక మరిన్ని సైనిక దాడులతో విరుచుకుపడతామని కుండబద్దలు కొట్టారు. తర్వాతి చర్యలపై అత్యున్నత స్థాయి భద్రతాధికారులతో మంగళవారం సాయంత్రం లోతుగా మంతనాలు సాగించారు. తాజా పరిణామాలతో గాజాలో శాంతియత్నాలకు తెర పడ్డట్టేనని భావిస్తున్నారు. ఇజ్రాయెల్ తమను సంప్రదించిన మీదటే తాజా దాడులకు దిగిందన్న అమెరికా ప్రకటన కూడా ఇందుకు బలం చేకూరుస్తోంది.



### భూతల దాడులు!

మంగళవారం నాటి దాడుల్లో డజన్ల కొద్దీ లక్ష్యాలను సమూలంగా ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. గాజాపై అతి త్వరలో భూతల దాడులకు కూడా సిద్ధమవుతున్నట్టు కన్పిస్తోంది. తూర్పు గాజాను ఖాళీ చేయాల్సిందిగా తాజా దాడుల అనంతరం ఇజ్రాయెల్ సైన్యం ఆదేశించింది. వారంతా మధ్య ప్రాంతంవైపు వెళ్లాలని పేర్కొంది. మిగిలి ఉన్న హమాస్ నేతలను కూడా అంతం చేయడంతో పాటు దాని వనరులు, మౌలిక సదుపాయాలన్నింటినీ ధ్వంసం చేయడమే ఇకపై లక్ష్యమని ఇజ్రాయెల్ అధికారి ఒకరు తెలిపారు. 2023 అక్టోబర్ 7న హమాస్ సాయుధులు ఇజ్రాయెల్‌లోకి చొరబడి విచక్షణారహితంగా దాడులకు దిగడం తెలిసిందే. వందలాది మంది పౌరులను కాల్చి చంపడమే గాక 250 మందికి పైగా ఇజ్రాయెలీలను బందీలుగా తీసుకెళ్లారు. దానికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ తెర తీసిన యుద్ధం 17 నెలలపాటు సాగింది. ఫలితంగా 50 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజా దాదాపుగా నేలమట్టమైంది. ఈ నేపథ్యంలో ఈజిప్ట్, ఖతార్, అమెరికా మధ్యవర్తిత్వంలో జరిగిన శాంతి చర్చలు ఫలించి జనవరి నుంచి ఆరు వారాల పాటు కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. 25 మంది బందీలను హమాస్, బదులుగా 2,000 మందికి పైగా పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టాయి. అది ముగిశాక రెండో దశ విరమణకు జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. తన వద్ద మిగిలిన 59 మంది ఇజ్రాయెల్ బందీలను వదిలేస్తానని, బదులుగా యుద్ధానికి పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టి సైన్యం గాజా నుంచి పూర్తిగా వైదొలగాలని హమాస్ డిమాండ్ చేసింది. అందుకు ఇజ్రాయెల్ ససేమిరా అంది.

### హమాసే కారణం: అమెరికా

ఇజ్రాయెల్ తాజా దాడులను అమెరికా సమర్థించింది. ఈ విషయమై ఇజ్రాయెల్ తమను ముందుగానే సంప్రదించిందని వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లెవిట్ వెల్లడించారు. ఉగ్రవాద చర్యలకు మూల్యం తప్పదంటూ హౌతీలతో పాటు హమాస్‌ను కూడా ట్రంప్ ఇటీవలే హెచ్చరించారని ఆమె గుర్తు చేశారు. తాజా పరిస్థితికి హమాసే కారణమని అమెరికా జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి బ్రయాన్ హ్యూస్ ఆరోపించారు.